File Copy
Dept. of Information and Public Relations, Hyd. A.P.

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd. H. NO. 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 55, సంచిక 96

విజయవాడ, శుక్రవారం 5—7—1968 THE ANDHRA PATRIKA ఉదయం ** 6 పుటలు 12 పైసలు

తుంగభద్ర నీటి తగాదా పరిష్కారానికి ఉన్నత స్థాయి సంఘం

కేంద్రం ప్రతిపాదన అమలుకు ఆంధ్ర ఒత్తిడి: మైసూర్ తిరస్కృతి

తుంగభద్ర బోర్డు రద్దుకు కూడా మైసూరు పట్టుబడ తున్నట్లు అసెంబ్లీలో వి.బి.రాజు వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, జూలై 4:

ఆంధ్ర, మైసూరు రాష్ట్రాల మధ్య వున్న విభేదాల సమస్యా యావత్తునూ పరిశీలించే దుకు ఉన్నతస్థాయీ సంఘాన్ని నియమించడం ద్వారా, తుంగభద్ర కాలువల జలాల పంపిణీ విషయంలో మైసూరుతో గల వివాదాన్ని సత్వరమే పరిష్కరించవలసిందిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తుంది.

రాష్ట్ర ముఖ్యమంత్రి తరపున రెవిన్యూ మంత్రి శ్రీ వి. బి. రాజు నేడు రాష్ట్ర శాసన సభలో ఈ విషయాన్ని ప్రకటిస్తూ, తుంగభద్రాప్రాజెక్టు బోర్డును రద్దుచేయాలని మైసూరు ప్రభుత్వం కేంద్రాన్ని కోరుతున్నట్లుగా ఆంధ్రప్రభుత్వానికి తెలియదని అన్నారు.

తుంగభద్రాబోర్డు గత సమావేశంలో బోర్డురద్దుకు అనుమతించబోమన్న వైఖరిని మనం అవలంబించామని ఆయన చెప్పారు.

బోర్డునుంచి, సమావేశం తుది "మినిట్స్" (సమావేశంలో జరిగిన కార్యకలాపాల రికార్డు) కోసం ఆంధ్రప్రభుత్వం ఎదురుచూస్తుందన్నారు.

శ్రీ నాదెళ్ల గోపాలకృష్ణయ్య అడిగిన అనుబంధప్రశ్నకు రెవిన్యూమంత్రి జవాబిస్తూ తుంగభద్ర కాలువలకు సంబంధించిన అయిదు అంశాల విషయంలో రెండు రాష్ట్రాలమధ్య వివాదం వున్నదన్నారు.

మొదటి వివాదాంశం తుంగభద్ర దిగువ కాల్వలో నీటిపారుదలకు, ఆ కాల్వక్రింద అభివృద్ధిపరచవలసివున్న ఆయకట్టు పరిమాణానికి సంబంధించినదని ఆయన చెప్పారు.

రెండవ వివాదాంశం తుంగభద్ర ఎగువ కాల్వలోపారే నీటిపరిమాణానికి, ఆ కాల్వక్రింద మన రాష్ట్రంలో సాగుచేయవలసివున్న ఆయకటు పరిమాణానికి సంబంధించినది.

మూడవ వివాదాంశం రాష్ట్రంలో ఆలంపూర్, గద్వాల, రాజోలిబండ ప్రాంతాలలో సాగుకోసం ఎడమకాల్వనుపొడిగించడానికి సంబంధించినది. నాల్గవదు వివాదాంశాలు తుంగభద్ర రిజర్వాయర్‌నుంచి కె. సి. కాల్వకు మంచినీటిని సప్లయి చేయడానికి, తుంగభద్ర రిజర్వాయర్‌నుంచి కృష్ణాడెల్టాకు నీటిని సప్లయిచేయడానికి సంబంధించినవి.

రెండు రాష్ట్రాలమధ్యవున్న వివాదాల సమస్యను పరిశీలించేందుకు కేంద్రప్రభుత్వం శ్రీ మోతీరామ్ అధ్యక్షతన ఒక ఉన్నతస్థాయీ సంఘాన్ని నియమించదలచుకొన్నదని శ్రీ రాజు తెలిపారు.

కేంద్రప్రభుత్వం 1966 లోనే పై ప్రతిపాదన చేసినప్పటికీ మైసూరు యింత వరకు తన ఆమోదాన్ని తెలుపలేదన్నారు. దానిలో ఉన్నతాధికార సంఘం నియామకాన్ని గురించి కేంద్రం ప్రకటించడంలో ఆలస్యమవుతోం దన్నారు.

రెండు రాష్ట్రాలమధ్యగల వివాదాలను సత్వరం పరిష్కరించడం ఉభయరాష్ట్రాల ప్రయోజనాలకు మంచిదని ఆయన అన్నారు.

ఎక్స్‌ప్రెస్ క్రింద పడి అసిస్టెంటు స్టేషన్ మాస్టరు మృతి

నెల్లూరు, జూలై 4: నెల్లు అసిస్టెంటు స్టేషను మాస్టరు ఫ్రాన్సిస్ ప్రమాదవశాత్తు హౌరా—మద్రాసు ఎక్స్‌ప్రెస్‌కింద పడిమొన్న మృతిచెందారు. ఆయన మంచి టెన్నిస్ ఆటగాడు. భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. (స్వ. వి)

నాసర్ మాస్కో రాక

విమానాశ్రయంలో ఘన స్వాగతం

మాస్కో, జూలై 4: రష్యాలో మూడు రోజుల అధికార పర్యటన నిమిత్తం సమైక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు గమాల్ అబ్దుల్ నాసర్ నేడిక్కడకు వచ్చారు.

ఆయనకు సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి లియొనిడ్ బ్రెజ్నేవ్, అధ్యక్షుడు నికొలాయ్‌పోడ్గోర్నీ, ప్రధానమంత్రి కోసిగిన్ స్వాగతం చెప్పారు.

అధ్యక్షుడు నాసర్ తన పర్యటనలో ఎక్కువ భాగం సోవియట్ నాయకులతో మధ్యప్రాచ్య పరిస్థితి పై చర్చకు వినియోగిస్తారు.

ఆయన సోవియట్‌యూనియన్ రావడం ఇది నాల్గవ సారి కాని, 1967 జూన్‌లో జరిగిన అరబ్— ఇజ్రేల్ యుద్ధానంతరం ఇది మొదటి సారి.

నాన్సింగ్‌లో హనోయ్ కన్సుల్ ఆఫీసు: చైనా రెడ్‌గార్డ్‌ల దోపిడి

హాంగ్‌కాంగ్, జూలై 4: పారిస్ శాంతి చర్చలలో అమెరికాతోపాటు హనోయ్ పాల్గొంటున్నందుకు నిరసనగా చైనారెడ్‌గార్డ్‌లు నాన్సింగ్‌లోని ఉత్తర వియత్నాం కాన్సులేట్‌ను దోపిడీ చేశారని కౌలూంగ్‌టాంగ్ అనుకూల వార్తా పత్రిక అయిన హాంగ్‌కాంగ్ టైమ్స్ వెల్లడించింది.

క్వాంగ్‌సీ రాష్ట్ర రాజధానినుంచి వచ్చిన యాత్రికులు చెప్పినదానిని పత్రిక ఉటంకిస్తూ, అధ్యక్షుడు మావో సెటుంగ్ భార్య అయిన మదామ్ చియాంగ్, చియాంగ్,(కేంద్ర సాంస్కృతిక విప్లవవర్గం ఉపనాయకురాలు,) మద్దతుతో రెడ్‌గార్డ్‌లు జూన్ ఆరంభంలో కాన్సులేట్ ఆవరణ బయట ప్రదర్శనలు జరిపారని తెలిపింది.

చైనా, ఉత్తర వియత్నాంల మధ్య ఉన్న మైత్రీ సంబంధాలకు విరుద్ధంగా అమెరికా సామ్రాజ్యవాదంతో హనోయ్ జరుపుతున్న సంప్రదింపులను ప్రదర్శకులు ఖండించారని ప్రత్యక్ష సాక్షులు చెప్పినట్లు పత్రిక వ్రాసింది.

ప్రదర్శకులు కాన్సులేట్ ఆవరణలోకి చొచ్చుకునిపోయి, వియత్నామీ రక్షకభటులను లొంగదీసిన అనంతరం కాన్సులేట్ సిబ్బంది దుస్తులను చింపివేశారు. కాన్సులేట్‌ను వారు దోపిడి చేశారు. మదామ్ చియాంగ్ చియాంగ్ ఆదేశాల ననుసరించి రెడ్‌గార్డ్‌లు వ్యవహరించినట్లు నగరంలో కరపత్రాలు పంచిపెట్టారు.

రష్యా, యుగోస్లావియాలతో భారత్ వాణిజ్య విస్తరణ

రెట్టింపు కాగల అవకాశం కలదని వాణిజ్యమంత్రి దినేష్‌సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 4:

భారత వాణిజ్యమంత్రి శ్రీ దినేష్‌సింగ్ సోవియట్ యూనియన్, యుగోస్లావియాలలో పది రోజులపాటు జరిపిన పర్యటన ముగించి నేడిక్కడకు తిరిగివచ్చారు. ఈ రెండు దేశాలతో ఆర్థిక సంబంధాలు మరింత పటిష్టం కాగలవన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు.

భారత్‌తో ఆర్థిక సంబంధాలు బలపరచుకోవాలని రష్యా, యుగోస్లావియాలు కృతనిశ్చయమైనట్లు తాను అభిప్రాయపడుతున్నానన్నారు.

రష్యాకు భారత్ ఎగుమతులు ఈ ఏడాదిలో 150 కోట్ల రూపాయలకు పైగా వుండగలవని, ఇవి 1975 నాటికి 50నుంచి 100 శాతానికి పెరుగ వచ్చునని శ్రీ దినేష్ సింగ్ పేర్కొన్నారు.

యుగోస్లావియాలో కూడా తాను వాణిజ్య విషయాలపై సంభాషణలు జరిపినప్పుడు భారత్‌నుంచి ఇతోధికంగా వస్తువులను దిగుమతి చేసుకొనాలన్న ఆకాంక్ష వ్యక్తం చేయబడినదన్నారు.

భారత్, యుగోస్లావియా, ఐక్య అరబ్ రిపబ్లిక్‌లమధ్య పరస్పరం వాణిజ్య సహకారం పెంపొందించుకునే విషయమై చర్చించడానికి సాధ్యమైనంత త్వరలో మంత్రిత్వస్థాయిలో త్రైపాక్షిక సమావేశం జరపాలని బెల్‌గ్రేడ్ చర్చలలో నిర్ణయించబడిందని తెలిపారు.

రష్యాకు భారత్ నైల్వే వ్యాగన్లు

భారత్‌నుంచి రైలు వ్యాగన్లను కొనాలన్న తన కాంక్షను రష్యా ధ్రువీకరించిందని భారత్‌పరకులు తప్పక కొనుగోలు చేయాలన్న 'షరతు' పై, తన పారవిమానాలు విక్రయానికి రష్యా ఆమోదించలేదని, వాటి విమానాలు మనకు నచ్చితేనే కొనడం జరుగుతుందని ఈ సందర్భంగా, రష్యన్ నిపుణుల బృందం భారత్ వచ్చి ఇక్కడి పారవిమాన యాన అధికారులతో చర్చలు జరుపగలదని ఆయన తెలిపారు.

పారిశ్రామిక రంగంలో కూడా సహకరించాలని రష్యన్లు ఆసక్తి చూపుతున్నారని, భారత బృందం ఈ యేడాది చివరలో మాస్కో వెళ్ళినపుడు ఈ విషయాలపై సంభాషణలు జరుపుతుందని, చర్చల ఫలితాలనుబట్టి దీర్ఘకాలిక ప్రణాళికను రూపొందించడం జరుగుతుందని అన్నారు.

60 కోట్ల పెట్టుబడితో ప్రభుత్వ రంగంలో ఎరువుల ఫ్యాక్టరీ

రామగుండం లేదా కొత్తగూడెంలో ఏర్పాటు: రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనకు ప్రధాని సుముఖత

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) న్యూఢిల్లీ, జూలై 4:

ఆంధ్రప్రదేశ్‌కు ప్రభుత్వ రంగంలో రసాయనిక కర్మాగారం ఒకటి లభిస్తోంది. రు 60 కోట్లు పెట్టుబడితో ఈ కర్మాగారం రామగుండంలో గాని, కొత్తగూడెంలో గాని ఏర్పాటు కావచ్చు.

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ పెట్రోలియం, రసాయనిక ద్రవ్యాల మంత్రి శ్రీ అశోక్‌మెహతాను నిన్న మధ్యాహ్నం కలుసుకున్న ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, "ఆంధ్రపత్రిక" ప్రతినిధితో మాట్లాడుతూ, ప్రభుత్వరంగంలో రసాయనిక ఎరువుల కర్మాగారాన్ని ఒకటి ఏర్పాటు చేసుకోవాలన్న రాష్ట్రప్రభుత్వ ప్రతిపాదనపట్ల, వారు ఉభయులుకూడా సుముఖంగా ఉన్నారని తెలియజేశారు.

—:o:—

'శాంతి'కి ఇంకా చాలా దూరంగా...

పారిస్‌లో వియత్నాం చర్చలతీరు

పారిస్, జూలై 4: వియత్నాం సమస్యపై అమెరికా రష్యాల మధ్య పారిస్‌లో జరుగుతున్న చర్చలు పడకొండవ సమావేశంకూడా నిన్న బుధవారంనాడు అనుకున్నట్లుగానే జరిగింది. నిన్నకూడా ఉభయపక్షాలు 3 గంటలసేపు చర్చలు జరిపారు.

చర్చల అనంతరము ఉత్తర వియత్నాం ప్రతినిధి శ్రీ ఎన్‌గుయెన్ థాన్‌లీ వ్యాఖ్యానిస్తూ "మేము శాంతికి ఇంకా చాలా దూరంగా ఉన్నాం...." అన్నారు.

అధికారికంగా జరిగిన చర్చలు 3 గంటలు జరిగాయి. మధ్యలో టీవిరామ సమయంలో మేం మాట్లాడుకున్నదంతా ఉబుసుపోక కబుర్లు మాత్రమేననికూడా ఆయన అన్నారు.

బ్రిగేడియర్ గ్యాన్ సింగ్ రాజీనామా

న్యూఢిల్లీ, జూలై 4: నెహ్రూ పర్వతారోహక శిక్షణ సంస్థ ప్రధానాధ్యాపకుడు బ్రిగేడియర్ గ్యాన్‌సింగ్ తమ పదవికి ఇచ్చిన రాజీనామాను ఆ సంస్థ కార్యవర్గం, సర్వసభ్య సమావేశాలు ఆమోదించాయి.

దేశీయాంగమంత్రి శ్రీ వై.బి. చవాన్ ఈ రెండు సమావేశాలకు అధ్యక్షత వహించారు.

భారత నౌకాదళంలో జలాంతర్గాములు

న్యూఢిల్లీ, జూలై 4 భారత నౌకాదళంలో జలాంతర్గాముల విభాగం జూలై ఆరవ తేదీన ఏర్పాటు కాబోతున్నది. మొదటి జలాంతర్గామి ఆ రోజు విశాఖపట్నంరేవు చేరుకుంటుంది.

జలాంతర్గాముల ప్రారంభోత్సవంలో పాల్గొనడానికి రేవు నౌకాదళ ప్రధానాధికారి ఎడ్మిరల్ ఎస్ చటర్జీ మొదటి జలాంతర్గామిని స్వీకరిస్తారు.

సోవియట్ యూనియన్‌నుండి భారత్ కొనుగోలు చేయగల అనేక జలాంతర్గాములలో ఇది మొదటిది

శాసనసభలో ఎక్సైజు బిల్లు ప్రతిపాదన

మత్తుపదార్థాల తయారీ, కొనుగోలు మొదలైనవాటి చట్టం సవరణకు సంకల్పం

హైదరాబాద్, జూలై 4

ఆంధ్రప్రదేశ్ ఎక్సైజు బిల్లును, రాష్ట్ర శాసనసభలో మద్యనిషేధం శాఖ మంత్రి శ్రీ వెనిగిళ్ళ సత్యనారాయణ నేడు ప్రవేశపెట్టారు.

మత్తును కలిగించే అన్నిరకాల మద్యాలు, మందుల ఉత్పత్తి, తయారీ, స్వాధీనం, రవాణా, కొనుగోళ్ళకు సంబంధించిన చట్టాన్ని సవరించి క్రోడీకరించడానికి యీ బిల్లు ఉద్దేశింపబడింది. ఇందు 74 నిబంధనలు ఉన్నాయి.

మానవులు వినియోగించే సారా, నల్లమందు, గంజాయి మొదలైనవాటిపై ఎక్సైజు సుంకం విధించడానికి సంబంధించిన చట్టాన్ని కూడా యీ బిల్లుద్వారా సవరిస్తారు.

ఆంధ్ర—తెలంగాణాలోని రెండుప్రాంతాలలో ప్రస్తుతం యీ విషయాలకు సంబంధించి రెండువిధములయిన శాసనాలు ఉన్నాయి. ఈ విషయంలో సమైక్యతా సాధనం యీ శాసనాలను ఏకం చేయడానికి యీ బిల్లు ఉద్దేశింపబడింది.

ఈ కొత్త చట్టాన్ని మొదట తెలంగాణాలో అమలుపరుస్తారు. ఆంధ్రప్రాంతంలో మద్యనిషేధాన్ని ఉపసంహరించినప్పుడు దీనిని వర్తింపజేస్తారు.

మంత్రివర్గ విస్తరణ

అవసరం వచ్చినప్పుడు చెబుతామని ముఖ్యమంత్రి ప్రకటన

("ఆంధ్రపత్రిక ప్రతినిధి")

హైదరాబాదు, జూలై 4 "మంత్రివర్గ విస్తరణను గూర్చి సమయం వచ్చినప్పుడు తప్పక చెబుతాను" అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి యివ్వాళ బేగంపేటలోని తమ నివాసంలో పత్రికా ప్రతినిధుల ప్రశ్నలకు బదులుగా చెప్పారు ముఖ్యమంత్రి యివ్వాళ మధ్యాహ్నం విమానంలో ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు తిరిగి వచ్చారు

మంత్రివర్గ విస్తరణ ఎప్పుడు అని ఒక విలేఖరి అడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రి పై విధంగా చెప్పారు.

నదీజలాల వివాద చట్టానికి సవరణ

న్యాయమూర్తుల సంఖ్యను ముగ్గురికి పెంచుతూ త్వరలో పార్లమెంటులో బిల్లు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

న్యూఢిల్లీ, జూలై 4: అంతర్రాష్ట్ర నదీజలాల వివాదాల చట్టం క్రింద ఏర్పాటయ్యే ట్రిబ్యునల్‌కు ఇప్పటిమాదిరిగా ఒక న్యాయమూర్తిని నియమించే బదులు ముగ్గురు న్యాయమూర్తులను నియమించేందుకు అవకాశం కల్పిస్తూ, పార్లమెంటు వచ్చే సమావేశంలో ఆ చట్టానికి ఒక సవరణ ప్రతిపాదిస్తారు.

అందువల్ల ఇందు నిమిత్తం ఆదిలో అనుకున్నట్లు ఆర్డినెన్స్ జారీ కాక పోవచ్చు.

ఇప్పుడు తలపెట్టిన ట్రిబ్యునల్ పరిశీలించదగు విషయాలపై తమ అభిప్రాయాలను తెల్పవలసిందిగా ఆయా రాష్ట్రాలకు కేంద్రం వ్రాసింది, రాష్ట్రాల ప్రత్యుత్తరాలు అందగానే, ట్రిబ్యునల్ పరిశీలనాంశాలను కేంద్రం రూపొందించగలదని కేంద్ర నీటిపారుదల, విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి డా. కె. ఎల్. రావు "ఆంధ్రపత్రిక" ప్రతినిధికి చెప్పారు.

న్యాయమూర్తుల సంఖ్యను ఒకటినుంచి మూడుకు పెంచుతూ ఇప్పుడు తలపెట్టిన సవరణ బిల్లును పార్లమెంటు ఆమోదించిన అనంతరం ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుందనికూడా ఆయన చెప్పారు.

కృష్ణా, గోదావరి నదీజలాల పంపిణీ వివాదానికి సంబంధించినంతవరకూ, మహారాష్ట్ర, మైసూరు రాష్ట్రాలు తమకు ఇతోధికంగా కేటాయింపులు జరగాలని వాదిస్తున్నాయి. 1951 నాటి ఒప్పందం ఖచ్చితంగా అమలు కావాలని ఆంధ్రప్రదేశ్ గట్టిగా వాదిస్తోంది.

వివాదంతో సంబంధంకల రాష్ట్రాలు ఏ విషయాలను పరిశీలించాలని కోరితే, ట్రిబ్యునల్‌కు ఆ విషయాలు పరిశీలనాంశాలు కాగలవనికూడా డా. రావు తెలియజేశారు.

1968-69 వార్షిక ప్రణాళికలో 5% జాతీయ ఆదాయం పెంపు

న్యూఢిల్లీ, జూలై 4:

1968-69 సంవత్సరానికి ప్రణాళికా సంఘం సిద్ధంచేసిన 2337 కోట్ల రూపాయల వార్షిక ప్రణాళికలో జాతీయ ఆదాయం 5 శాతం పెరుగుతుందని ఆశిస్తున్నారు.

1968—69లో వాతావరణ పరిస్థితి అనుకూలంగా ఉండగలదని, పారిశ్రామిక ఉత్పత్తి 5 నుంచి 6 శాతం పెరుగుతుందని భావిస్తూ యీ అంచనా వేయబడింది. నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులు సరాలలో పూర్తి కావటం వలన యివి సాధ్య పడగలవని.

ప్రణాళికా సంఘం సిద్ధం చేసిన వార్షిక ప్రణాళిక ప్రస్తుతం అమ్మలో ఉన్నది. త్వరలో విడుదల కాగలదు.

వార్షిక ప్రణాళికలో 10 కోట్ల 20 లక్షల టన్నుల ఆహార ఉత్పత్తిని లక్ష్యంగా పెట్టుకున్నారు. గత సంవత్సరం 9 కోట్ల 50 లక్షల టన్నుల ఆహార ధాన్యాల ఉత్పత్తి.

(మిగతా 2 వ పేజీలో)

మీ ఓటు ఎవరికి?

—:o:—

విద్యకు, రాజకీయచైతన్యానికి, సాంఘిక పురోభివృద్ధికి పుట్టినిల్లయి, 13 వేల మంది పట్టభద్రులు గల కృష్ణా గుంటూరు జిల్లాల నియోజకవర్గములో జూలై 7న జరిగే ఎన్నికలలో అమూల్యమైన మీ ఓటు ఎవరికి? ఒకటికి రెండు సార్లు అడిగారని, అంతతేలికగా మీఓటు నివ్వరని నావిశ్వాసం. అభ్యర్థుల అర్హతలు, వారు పాల్గొన్న ప్రజాహితకార్యక్రమాలు చూసి, వారి శక్తిసామర్థ్యాలను గమనించి ఓటు వేయటం విద్యాధికుల ధర్మమని మీకు తెలుసు. విద్యావ్యాప్తికి, సంఘసేవలో, సాంస్కృతికి సంఘాలలో బాధ్యతగల పనులు నేను నెరవేర్చినంగతి మీకు తెలిసియే యుండవచ్చును. మీ ప్రతినిధికి కుండవలసిన అర్హతలు నాలో ఉన్నవని మీరు భావిస్తే, మీ ప్రథమ ఓటును యిచ్చి గెల్పించమనవి. మీ ప్రతినిధినని నిరూపించుకుంటాను.

(ప్రిన్సిపాల్, రవి టుటోరియల్ కాలేజి, గుంటూరు)

CVN ధన్, M.A.,
(గుంటూరు, కృష్ణా పట్టభద్రుల నియోజకవర్గ పార్టీ అభ్యర్థి)

GEMINI

నెల్లూరు జిల్లా గ్రామంలో తొట్లాట: ఇద్దరి మృతి

3 స్త్రీలతో సహా 14 మందికి గాయాలు

(స్వకీయ విలేఖరి)

నెల్లూరు, జూలై 4: ఇక్కడకు ఎనిమిది మైళ్ళ దూరంలోగల పెనుబర్తిలో గ్రామ పార్టీల తగాదాల కారణంగా ఉభయవర్గాల వారు నిన్న సాయంత్రం మారణాయుధాలతో కొట్టుకున్నారు.

మార్క్సిస్టు కమ్యూనిస్టు నాయకుడు ఎద్దనపర్తి పంచాదారెడ్డి అక్కడికక్కడే మరణించాడు. ముగ్గురు మహిళలతోసహా 14 మందికి గాయాలు తగిలాయి.

గాయపడిన అందరిని నెల్లూరులోని — ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు. గాయపడిన వారిలో ఒకరు ఆసుపత్రిలో మరణించారు. మరొకరి పరిస్థితి తీవ్రంగా ఉంది.

పోలీసు సూపరింటెండెంట్ శ్రీ కె. విజయరామారావు డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ రామచంద్రరావులు ఆ గ్రామానికి హుటాహుటిని సాయుధబలగంతో వెళ్ళారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

టి. నరసయ్య, లింగయ్య, బి. డేనియల్, రామసుబ్బమ్మ, సి. హెచ్. సుబ్బమ్మ, నరసయ్య, చెన్నయ్య, కె. లింగయ్య, డి. పాపయ్య, సి. హెచ్. నరసయ్య, డి. వెంకటేషారెడ్డి, పల్లంరెడ్డి సుందరరామిరెడ్డి, ఇ. సీతారామిరెడ్డి, నాయుడు వెంకటేషారెడ్డిలు గాయాలతో ఆసుపత్రిలో ఉన్నారు.

పాదాలలో ఆనెలా?
చింతపడవద్దు
పాదాలలోని ఆనెలను వేళ్లతో పోగొట్టి వస్త్ర పరచు బహిర్దేహనమందు. వెల రు. 5/- స్వయంగా లేక వి.పి.పి. ద్వారా పొందవచ్చును.
శ్రీ అంబికా మెడికల్ హాల్
పి.బి. నెం. 300, 19, కుమరప్పముదలి వీధి, (మురుగన్ టాకీస్ సమీపం) మద్రాసు—1. ఫోన్: 87533.

హోమియోపతి
ఇంగ్లీషులోనుతెలుగులోను హోమియోపతి వైద్యంపై పోస్టల్‌ట్యూషన్ ఇవ్వగలము. వైద్యంచేయుటకును, ప్రభుత్వమువారి 'B' రిజిస్ట్రేషను సంపాదించ సందిల్లలగుట కును ఇదిమిక్కిలి ఉపయోగమైనది. వివరములుగల లెటరు (ప్రాస్పెక్టస్ కొరకు ఈ దిగువ యడ్రసుకు వ్రాయండి.
ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతీ
6, స్ట్రింగర్సువీధి, మద్రాసు—1.

ప్రసాద్ పైనాన్సు కార్పొరేషన్
నెం. 1, తాతాముదియప్పన్ వీధి మద్రాసు—1.
మేము లారీలు, బస్‌లు, కార్లు పైన సరసమైన ఎడ్డీలతో పైనాన్సు యివ్వగలము.

తెల్లవెంట్రుకలుండవు
పొగడడం మాకు ఇష్టంలేదు. కానీ "Shyam Kanti" ఆయుర్వేదిక్ సెంటెడ్ ఆయిల్ తెల్ల వెంట్రుకలను నల్లగా మార్చును. మొదటితైలపు నల్లని వాసిని నల్లనిగా మార్చి, అటుపైన నల్లని వెంట్రుకలే వచ్చును. ఈ ఆయిల్ జ్ఞాపకశక్తి కంటిచూపు వృద్ధి పరచును. లాభం పొందినవారు 1000 పైగా మాకు వ్రాసి యున్నారు. లాభం లేకున్న డబ్బు వాపసు. ధర: రు. 9/-
Punjab Trading Co., (V.N.) P.O. Katri Sarai (Gaza)


ది షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీసు: స్టీల్ స్ట్రీట్ హౌస్, 4 వ ఫ్లోర్, దిన్‌షావా గోడ్, బొంబాయి-1.
పోర్టు బ్లయర్ / మద్రాస్
m. v. 'అండమాన్స్'
పై నౌకల్ప్రయాణీకులతోను సరకులతోను పోర్టుబ్లయర్ నుండి 5-7-1968 తేదీ ఉ॥10 గంటలకు మద్రాస్ చేరుకొనును. నౌకలేవు వేరిన వెంటనే ప్రయాణీకుల నౌకనుండి దింపబడుగురు. పోర్టు బ్లయర్‌కు వెళ్లదలచిన ప్రయాణీకులు, నౌక మద్రాసు చేరిన మొదలు టిక్కెట్టు ఇవ్వబడును. వివరములకు: ఏజెంట్లు:
శే.పి.వి. షేక్ మహమ్మద్ రౌథర్ & కం॥ 41, లింగిచెట్టి వీధి, మద్రాసు—1. ఫోన్: 25756 తంతి: 'SHIPINDIA' (5 Lines)

ఉక్కు ఫ్యాక్టరీలు స్వశక్తిపై నిర్మాణం

— మొరార్జీ ఆశాభావం

దుర్గాపూరు, జులై 4 : విదేశీ సహాయంతో నిమిత్తం లేకుండానే త్వరలో మనం ఉక్కు కర్మాగారాలను నెలకొల్పుకోగలుగుతామనడంలో తమకెట్టి సందేహం లేదని ఉపప్రధాన మంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ ఈ ఉదయం ఇక్కడ స్కూల్స్ (పైపులు, గొట్టాలు తయారు చేయడానికి కావలసి వచ్చే ముడిపదార్థం) మిల్లుకు ప్రారంభోత్సవం జరుపుతూ తెలిపారు.

"మన దేశాన్ని పీడిస్తున్న దారిద్ర్యాన్ని సాధ్యమైనంత త్వరలో పారద్రోలేందుకు

(మిగతా 4 వ పేజీలో)

అక్రమ ఆక్రమణ దారుల తొలగింపు బిల్లు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 4: ఆంధ్రప్రదేశ్ సర్వజనిక ఆవరణల అనధికృత ఆక్రమణ దారులు తొలగింపు బిల్లుపై రాష్ట్రశాసన సభ ప్రథమ పఠనం జరిపిన తరువాత భవనాల శాఖామంత్రి సమాధానమిస్తూ ఉండగా రేపు ఉదయం సమే వాయిదావడింది.

ప్రభుత్వభవనాలుఆవరణలుభవనాలకుసంబంధించినతోటలలో ఆక్రమణచేసినవారిని ముందు నోటీసు యిచ్చి తొలగించడానికి, అట్టి చర్యను సివిల్ కోర్టులో ఆక్షేపించటానికి వీలు లేకుండానూ యీ బిల్లు పుస్తావించబడినదని భవనాలశాఖమంత్రి శ్రీ జె. వి. నరసింగరావు అన్నారు.

బిల్లుపై మాట్లాడిన చాలామంది ప్రతిపక్ష సభ్యులు యీ బిల్లు పేదలకు హింసాకరంగా అవుతుందనీ న్యాయస్థానాల ప్రమేయం లేకపోవటం అన్యాయం అనీ విమర్శించారు.

దీనిని ప్రభుత్వం ఉపసంహరించుకొనాలని లేదా ప్రజాభిప్రాయానికి పంపాలనీ సభ్యులు కోరారు.

దీనిపై జరిగిన చర్చలో శ్రీయుతులు రావిపాటి మహానంద, స్వర్ణవేమయ్య, మారెబంగారెడ్డి, జె. శివయ్య, మారే వెంకటనారాయణ, కె. అంజనరెడ్డి, శ్రీమతి జె. ఈశ్వరీబాయ్, శ్రీయుతులు గాడే వెంకటరెడ్డి, టి. సత్యనారాయణ, బి. నిరంజనరావు, వావిలాల గోపాలకృష్ణయ్య, పి. సన్యాసిరావు, సి. వి. కె. రావు, ఎం. పరాంకుశం పాల్గొన్నారు. శ్రీ ప్రగడ కోటయ్య బిల్లును బలపర్చారు.

—:o:—

ఫ్యాక్టరీ పొగవల్ల 6 మంది విద్యార్థులకు అస్వస్థత

పాలు బొంబాయి వద్ద దుర్ఘటన

బొంబాయి, జులై 4 : బొంబాయి పరిసర ప్రాంతమైన గోరేగాన్‌లోని ఒక స్కూలు పక్కన ఉన్న పీసం ఫ్యాక్టరీనుంచి వచ్చిన పొగకు గురి అయిన ఆరుగురు స్కూలు పిల్లలను నిన్న ఆసుపత్రిలో చేర్చడం జరిగిందని పోలీసులు చెప్పారు.

మొత్తం తొమ్మిదిమంది పిల్లలకు ఈ పొగవల్ల అనారోగ్యం కలుగగా, విద్యాసంతరం ముగ్గురిని పంపివేయడం జరిగింది.

నిన్న ఉదయం తరగతులు ప్రారంభమైన వెంటనే, ఫ్యాక్టరీ తాలూకు పొగ స్కూలు గదులలోకి వ్యాపించడంతో ఇద్దరు పిల్లలు వాంతులు చేసుకోనారంభించారు. మిగతా వారికి దగ్గు వచ్చింది. ఉపాధ్యాయులు అప్పుడు ఆ పిల్లలను గదిలోనుంచి బయటికి తీసుకు వెళ్లారు.

పీసం దిమ్మలను పోత పోస్తుండగా పొగ బయటికి వచ్చింది.

పిల్లలు ఆరోగ్యంగా ఉన్నారని, ఆసుపత్రి అధికారులు నిన్న రాత్రి చెప్పారు.

—:o:—

దక్షిణాది గ్రంథాల హిందీ అనువాదాలు

భాషాసమైక్యతకు దోహదం: హిందీకవి 'దినకర్' వివరణ

న్యూఢిల్లీ, జులై 4 : దక్షిణాదిన హిందీ భాషను, ఉత్తరాదిన దక్షిణ భారతీయ భాషలను వ్యాపింప చేయుటలో దక్షిణ భారత హిందీ ప్రచార సభ చేస్తున్న కృషి నిన్న సాయంత్రం ఇక్కడ హిందీ భాషాద్వారా తెలుగు బోధనకై ఉద్దేశింపబడిన ఆరు పుస్తకాల ఆవిష్కరణ సందర్భంగా జరిగిన సభలో ప్రశంసించబడింది.

ప్రముఖ హిందీ కవి డాక్టర్ రామధారీ సింహ 'దినకర్' ఈ పుస్తకాలు ఆవిష్కరిస్తూ, దక్షిణ భారతీయ భాషలలోని ముఖ్యమైన గ్రంథాలను హిందీలోకి అనువదించటంవల్ల దేశ భాషాసమైక్యతకు దోహదం జరుగుతుందని పేర్కొన్నారు.

—:o:—

కుటుంబ నియంత్రణ: స్వీడన్ సహాయం

న్యూఢిల్లీ, జులై 4 : భారత కుటుంబ నియంత్రణ కార్యక్రమాలకు స్వీడన్ ప్రభుత్వం రు. 1.46 కోట్ల విలువ గల పరికరాలను సరఫరా చేయడానికి అంగీకరించింది.

8 తేదీన ప్రధాని గౌహతి రాక

2 రోజులపాటు వరద బాధిత ప్రాంతాల సర్వేక్షణ

షిల్లాంగ్, జులై 4 : ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి జులై ఎనిమిదవ తేదీనుంచి రెండు రోజులపాటు అస్సాంలో అధికారికంగా పర్యటిస్తారని నిన్నరాత్రి ఇక్కడ అధికార పూర్వకంగా తెలియువచ్చింది.

కేంద్ర పారిశ్రామికాభివృద్ధి శాఖామంత్రి శ్రీ ఫక్రుద్దీన్‌అలీ అహమ్మద్, నీటిపారుదల శాఖామంత్రి డాక్టర్ కె.ఎల్. రావుతో కలసి జులై ఎనిమిదవ తేదీ ఉదయం విమానంలో అసు గౌహతి వచ్చి, ఆ వెంటనే ఎగువ అస్సాంలోని వరదబాధిత ప్రాంతాల పరిశీలనకు విమానంలో వెడతారు.

—:o:—

రైల్వే గాంగ్‌మన్‌కు ప్రయాణికుల బహుమతి

దురాంతో-బొంబాయి ఎక్స్‌ప్రెస్ ప్రమాదం నివారించినందుకు

హరిద్వార్, జులై 3 : బొంబాయి వెళ్లవలసిన డెహ్రాడూన్ ఎక్స్‌ప్రెస్ రైలు, పట్టాలుతప్పి పడిపోవలసిన ప్రమాదాన్ని నివారించినందుకు మొన్న ఒక గాంగ్‌మన్‌కు రైలు ప్రయాణికులు తమంత తాము 60 రూపాయలు వసూలుచేసి బహూకరించారు.

రైలు కన్‌రాన్, లయోవాలా స్టేషనుల మధ్యనుండగా, ఒక గాంగ్‌మన్ రైలులైను పగులుగా తయారై, పట్టాలు సక్కలక్యాసించటం చూచి రైలు ఆపమని డ్రైవరుకు సిగ్నల్ ఇచ్చాడని రైల్వేఅధికారులు పేర్కొన్నారు.

రైలులైను మరమ్మతులు జరిగినమీదట రైలు వెళ్ళింది. హరిద్వారానికి శాంతి గంటలు

అక్రమ రేవుల అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం

శాసనసభలో సభ్యుల విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జులై 4: ఆంధ్రప్రదేశ్‌లో చిన్నతరహా రేవులను అభివృద్ధి చేయడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహించినందుకు నేడు శాసనసభలో రాష్ట్ర ప్రభుత్వాన్ని పలువురు సభ్యులు విమర్శించారు.

భారత రేవులు (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లుపై జరిగిన చర్చలో పాల్గొంటున్న సభ్యులు పై విమర్శ చేశారు.

బిల్లుపై జరిగిన చర్చకు కమ్యూనికేషన్లు మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు సమాధానం చెబుతూ మచిలీపట్నం, కాకినాడ రేవుల అభివృద్ధికై నాలుగు కోట్ల రూపాయలు మంజూరు చేయాలని కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం పత్రిడి చేస్తున్నట్లు తెలిపారు.

1.25 కోట్ల రూపాయల ఖర్చుతో మచిలీపట్నం రేవును అభివృద్ధి పర్చటానికై ప్రణాళిక సిద్ధం చేసినట్లు కూడా ఆయన అన్నారు.

నాల్గవ ప్రణాళికలో కృష్ణపట్నం అభివృద్ధికై 40 లక్షల రూపాయలు ఖర్చు చేయాలని కూడా నిశ్చయించినట్లు ఆయనతెలిపారు.

రేవుల నిధిని రాష్ట్ర సమాహార నిధికి మళ్లించటానికి యీ బిల్లు ఉద్దేశించబడింది. ఈ చర్యను సభ్యులు వ్యతిరేకించారు. దీనివలన ఇప్పటికే జరిగినట్లయితే యీ ధనాన్ని రేవులు అభివృద్ధికి కాక మరొక విధంగా ఖర్చు పెట్టటం జరుగుతుందని వారు అన్నారు.

రాష్ట్రంలో చిన్నతరహా రేవులను అభివృద్ధి చేయటంలో రాష్ట్ర ప్రభుత్వంఎందుకు నిర్లక్ష్యంగా ఉంటున్నదో తమకు తెలియలేదని మితవాద కమ్యూనిస్టు శ్రీ జి. శివయ్య అన్నారు.

కృష్ణపట్నం అభివృద్ధికై కేటాయించిన నిధులు యింత వరకు ఖర్చు పెట్టనందుకు శ్రీ బి. రత్నసభాపతి (డి. ఎస్) విచారం వ్యక్తం చేశారు.

కృష్ణపట్నం రేవు అభివృద్ధికై కేటాయించిన మొత్తాన్ని ఆ రేవు అభివృద్ధికే కేటాయించాలని శ్రీ అప్పదాత మాధవరావు (జనసంఘం) అన్నారు.

ఆంధ్రలోముఖ్యమైన రేవులన్ని ఇంకా హినస్థితిలోనే ఉన్నందునవిగుమతులన్ని మద్రాసునుండే జరుగుతున్నవని శ్రీ ప్రగడ కోటయ్య (కాం) అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో నుండి జరిగే ఎగుమతులన్నీ అధికభాగం గుంటూరు నుండే జరుగుతున్నాయి కాబట్టి వాడరేవుపు అభివృద్ధి చేయాలని ఆయన అన్నారు.

శ్రీ పోతుల గున్నయ్య (కాంగ్రెసు) ప్రసంగిస్తూ కలింగపట్నం రేవు అభివృద్ధికి చర్యలు తీసుకొనాలని విజ్ఞప్తి చేశారు.

భీమునిపట్నం, కళింగపట్నం రేవులను అభివృద్ధి చేయాలని శ్రీ కృష్ణమూర్తి (డి.ఎస్) అన్నారు.

రేవుల నిధిని సమాహార నిధిలో విలీనాన్ని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, శ్రీ పూల సుబ్బయ్య వ్యతిరేకించారు.

శ్రీయుతులు ఎన్. రాములు, వి. సి. కేశవరావు, గంట్లానా సూర్యనారాయణ, పానుగంటి పిచ్చయ్య, కె. మునిస్వామి కూడా ప్రసంగించారు.

—:o:—

ఎడ్లబండితో బస్సు ఢీ: ఒకని మృతి

నెల్లూరు, జులై 4: ఇక్కడకు 5 మైళ్ళ దూరంలోగల వేదాయపాలెం సమీపంలో తిరుపతి—బందరు ఆర్. టి. సి. బస్సు గతరాత్రి రెండుఎడ్లబండిని ఢీకొన్నది. బండితోలేవాడు, ఎద్దులు అక్కడికక్కడే మరణించాయి. ఆర్.టి.సి. బస్సు డ్రైవరును లరెస్టు చేశారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

త్రినేత్రుని జననం

నేపాల్‌లోని బరాజిల్లాకు చెందిన రతన్‌పూర్ గ్రామంలో జియోబుల్ అనే స్త్రీ మూడు నేత్రాలు మృత శిశువును ప్రసవించింది. ఆ పాపకు రంటి పాపల మధ్య మూడో కన్ను, ముక్కు ఉన్నవి.

విచిత్రమైన ఆ శిశువు బరువు10 పౌనులు. రెండేళ్ల పాపవలె కనబడింది.

(యు. ఎన్. ఐ)

భారత్‌లో బ్రిటన్ కొత్త హైకమీషనర్

సర్ మోరిస్ జేమ్స్

లండన్, జులై 4 : కామన్వెల్త్ కార్యాలయం అధినేత సర్ మోరిస్ జేమ్స్ భారత్‌లో బ్రిటన్ కొత్త హైకమిషనర్‌గా నియమితులైనారని, ఉన్నత వర్గాలవారు నిన్నరాత్రి చెప్పారు.

శ్రీ జాన్ ఫ్రీమన్ స్థానే ఆయన తమ పదవిని అక్టోబరు ప్రాంతాల్లో స్వీకరిస్తారు. శ్రీ ఫ్రీమన్ తిరిగి అమెరికాలో బ్రిటన్ రాయబారిగా నియమితులవుతున్నారు.

శ్రీ జేమ్స్ వయస్సు 52 సంవత్సరాలు. ఆయన ఇదివరకు పాకిస్తాన్‌లో బ్రిటన్ హైకమిషనర్‌గా పనిచేశారు. దౌత్యరంగంలో ఆయనకు మంచి పేరున్నది.

దక్షిణాఫ్రికాలో గౌరవ కార్యదర్శిగా యుద్ధానంతరం ఆయన లిబియాలో జీవితాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత ఆస్ట్రేలియా, న్యూజీలాండ్‌లలోకూడా ఈ శాఖలో పనిచేశారు.

—:o:—

ఉద్యోగుల తొలగింపు వల్ల ప్రభుత్వానికి రు. 7½ కోటు ఆదా

శాసనసభలో రెవెన్యూ మంత్రి వివరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, జులై 4 : ఖర్చులో పదిశాతం కోత విధించుకుని, 6114 మంది ఉద్యోగులను ఉద్యోగాలనుంచి తొలగించడం వల్ల రాష్ట్రప్రభుత్వం రు. 7.6 కోట్లు ఆదాచేయగలిగిందని రెవెన్యూమంత్రి శ్రీ వి. బి. రాజు ఈవేళ శాసనసభలో తెల్పారు.

శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ కె. గోవిందరావు, తదితరులు అడిగిన ప్రశ్నలకు ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి తరుపున రెవెన్యూమంత్రి ప్రత్యుత్తరమిస్తూ, కొత్తగా 3625 పోస్టులు సృష్టించడంద్వారా, ఉద్యోగాలనుంచి తీసివేయబడిన వారిలో 505మందికి తిరిగి ఉద్యోగాలు చూపడం జరిగిందనీ, మిగతావారికి కొత్తపోస్టులు కాలంసిన అర్హతలు లేకపోవడంవల్ల, వారిని తీసుకొనలేదనీ తెలిపారు వివరాలు. కొత్తపోస్టులను సృష్టించడంవల్ల రు. 52 లక్షలు అదనంగా ఖర్చుకాగలదని ఆయన వివరించారు.

శ్రీ పి. సుబ్బయ్య అడిగిన అనుబంధ ప్రశ్నకు రెవెన్యూమంత్రి సమాధానం చెబుతూ, నీటి పారుదల, సెటిల్మెంట్‌శాఖలో ఉద్యోగాలనుంచి తొలగించిన 460 మంది ఉద్యోగులను సర్వీస్ బ్రేక్ కలుగకుండా త్వరలో తిరిగి తీసుకొనడం జరుగుతుందన్నారు. జాయింట్‌సిట్టింగ్ విభజనమేరకు ప్రభుత్వానికి సిబ్బందిరూపంలో రావలసిన మొత్తం పూర్తిగా వసూలు కాకపోవడంవల్ల ఈ ఉద్యోగులను పనులనుంచి తొలగించారని ఆయన చెప్పారు. జాయింట్ సిట్టింగ్ విభజనవల్ల రు. 20 లక్షలు నష్టం అని ప్రభుత్వం అశించగా ఇంతవరకు రు. 10 లక్షలు మాత్రమే వసూలు అయింది.

చండీఘర్ సమస్య పరిష్కారానికి ఆందోళన

పంజాబ్ ఫతేసింగ్ ప్రకటన

అమృతసర్, జులై 4 : పంజాబ్ పునర్వ్యవస్థీకరణ సందర్భంగా అపరిష్కృతంగా మిగిలిన చండీఘర్ భాగాలనుగల ప్రాంతం, సంజాబీ ఇతర ప్రాంతాలకై నిర్ణయం చేయటంలో కేంద్రప్రభుత్వం ఆలస్యం చేస్తుంటే తాము ఆందోళన ప్రారంభించగలమని అకాలీ నాయకుడు సంత్ ఫతేసింగ్ నిన్న హెచ్చరిక చేశారు.

పత్రికా రచయితలతో సంభాషిస్తూ, అలాంటి ఆందోళన జరిపితే దేశానికి ప్రభుత్వానికికూడా భారీ నష్టం సంభవించగలదని ఆయన అన్నారు.

సమస్యను పరిష్కరించడానికి కేంద్రప్రభుత్వాన్ని అర్థించారు. వివాదాస్పద ప్రదేశాలన్నిటిని సంప్రదింపులద్వారా శాంతియుతపద్ధతిలో పరిష్కరించుకోవాలని తాము కోరుతున్నామని ఆయన స్పష్టం చేశారు. నర్దార్ హుకుం సింగ్ ఇచ్చిన హామీలను అమలుపర్చవలసిందని ఆయన కేంద్రప్రభుత్వాన్ని కోరారు.

తెంకసిఉపఎన్నికలో డి. ఎం. కె. అభ్యర్థి గెలుపు

మద్రాసు, జులై 4 : నిన్న మద్రాసు శాసన సభకు తెంకసి నియోజకవర్గం నుంచి జరిగిన ఉపఎన్నికలో డి. ఎం. కె. అభ్యర్థి శ్రీ కె. ఎం. కదిరవన్ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ తిరుమలై కుమార్‌పై 23,286 ఓట్ల తేడాతో గెలుపొందారు.

కాంగ్రెస్ శాసనసభ్యుడు శ్రీ జి. ఎ. చిదంబరంపిళ్ళై మృతివల్ల ఈ ఉపఎన్నిక జరిగింది.

నాల్గవ ప్రణాళిక

(1 వ పేజీ తరువాయి)

జరిగిందన్న అంచనాపై 1968—69 సంవత్సరానికి యీ లక్ష్యం నిర్ణయించారు.

గత సంవత్సరం 11 లక్షల 50 వేల టన్నుల ఎరువులు వినియోగించబడగా 1968—69లో 17 లక్షల టన్నుల ఎరువులు వినియోగించబడగలనని అంచనాచేస్తున్నారు. గత సంవత్సరం 2 కోట్ల 9 లక్షల ఎకరాలకు నీటిపారుదల సౌకర్యం అందిన తేయగా 1968—69లో యీ సౌకర్యం 2 కోట్ల 31 లక్షల ఎకరాలకు విస్తరింప చేయగలదని ఆశిస్తున్నారు.

అదే విధంగా గత సంవత్సరం 1 కోటి 31 లక్షల కిలోవాట్ల విద్యుత్ ఉపయోగించగా, 1968—69లో ఒక కోటి 52 లక్షల కిలోవాట్ల విద్యుత్ వాడగలరని ఆశిస్తున్నారు.

(యు. ఎన్. ఐ)

రాకెట్ విధ్వంసక వ్యవస్థ

నిర్మాణం కొనసాగించాలని అమెరికా సంకల్పం

వాషింగ్టన్, జులై 4 : కీలక ఆయుధాల పరిమితి విషయంపై అమెరికా రష్యాల మధ్య చర్చలు జరుగనున్నప్పటికీ, 500 కోట్ల డాలర్లతో నిర్మించ దలచిన రాకెట్ నిధ్వంసక యంత్రాంగ నిర్మాణం కొనసాగించటానికి అమెరికా రక్షణ కార్యాలయం సుముఖంగా వున్నది.

రష్యాతో చర్చల ఫలితంగా విధానంలో మార్పులు రాగలవని ప్రభుత్వానికి స్పష్టమైతేనే తప్ప యీ యంత్రాంగం నిర్మాణం కొనసాగించాలని అధికారులు భావిస్తున్నారు.

రష్యాలో జరుగనున్న చర్చలలో అమెరికా రక్షణశాఖ అధికారులు సమాంతర హామీ గురించి భావిస్తున్నారు. (యు. ఎన్. ఐ)

—:o:—

జె. వి. నరసింగ రావు

హైదరాబాద్, జులై 4 : కమ్యూనికేషన్లమంత్రి శ్రీ జె.వి. నరసింగరావు ఏడవ రేడియో మఖ్తల్‌కు వెడతారు. కార్నెపల్లి సందర్శనితోర్‌కు ప్రారంభోత్సవం చేస్తారు. మఖ్తల్‌లో ఎన్.టి.ఆర్ విగ్రహానికి శంకుస్థాపన చేస్తారు. సాయంత్రానికి రాజధానికి తిరిగి వస్తారు.

ఖైదీ నుంచి తప్పించిన పోలీసులపై 200 మంది గ్రామస్థుల దాడి

కాలు లు నిప్పులం కాగా, ఖైదీ ను గ్రామీణులు తీసుకువెళ్లిన ఉదంతం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జులై 4 : నిజామాబాద్ జిల్లాలో భరాజ్ గ్రామంలో నిన్న సంగతివారు గ్రామ రెండువందల మంది దాడి చేయగా అత్యవసరమై పోలీసులు కాల్పులు జరిపారు.

ఆ గ్రామం నుండి పోలీసులు 15 మందిని తీసుకు వెళ్లి 15 బంగాలులోను 30 జీప్‌లు పోయ్యంలోనూ తిరిగి వస్తున్నారు. ఇదివరకే గ్రామస్థులు పోలీసులపై రాళ్ళు రువ్వారు.

పోలీసులు గాలిలో కాల్పులు జరిపినప్పటికీ ఫలితం లేకపోయింది. పోలీసులపై రాళ్ళదెబ్బలు తగిలాయి.

పోలీసు వన్ రుపోలీసుల్ను తక్కువగా వుండటంచేత గ్రామస్థులు వెళ్లకుండా పోలీసు బందోబస్తు చేయలేకపోయారు.

ప్రజలు పోలీసులపై ఒక అర్జెంటుగా తగిలగా, ఒంటెలును, ఓయ్యలు జీప్‌లను తీసుకువస్తున్నారు.

చిన్న రేవుల అభివృద్ధి

రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం

శాసనసభలో సభ్యుల విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జులై 4: ఆంధ్రప్రదేశ్‌లో చిన్నతరహా రేవులను అభివృద్ధి చేయడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహించినందుకు నేడు శాసనసభలో రాష్ట్ర ప్రభుత్వాన్ని పలువురు సభ్యులు విమర్శించారు.

భారత రేవులు (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లుపై జరిగిన చర్చలో పాల్గొంటున్న సభ్యులు పై విమర్శ చేశారు.

బిల్లుపై జరిగిన చర్చకు కమ్యూనికేషన్లు మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు సమాధానం చెబుతూ మచిలీపట్నం, కాకినాడ రేవుల అభివృద్ధికై నాలుగు కోట్ల రూపాయలు మంజూరు చేయాలని కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం పత్రిడి చేస్తున్నట్లు తెలిపారు.

1.25 కోట్ల రూపాయల ఖర్చుతో మచిలీపట్నం రేవును అభివృద్ధి పర్చటానికై ప్రణాళిక సిద్ధం చేసినట్లు కూడా ఆయన అన్నారు.

నాల్గవ ప్రణాళికలో కృష్ణపట్నం అభివృద్ధికై 40 లక్షల రూపాయలు ఖర్చు చేయాలని కూడా నిశ్చయించినట్లు ఆయనతెలిపారు.

రేవుల నిధిని రాష్ట్ర సమాహార నిధికి మళ్లించటానికి యీ బిల్లు ఉద్దేశించబడింది. ఈ చర్యను సభ్యులు వ్యతిరేకించారు. దీనివల్ల ఇప్పటికే జరిగినట్లయితే యీ ధనాన్ని రేవులు అభివృద్ధికి కాక మరొక విధంగా ఖర్చు పెట్టటం జరుగుతుందని వారు అన్నారు.

రాష్ట్రంలో చిన్నతరహా రేవులను అభివృద్ధి చేయటంలో రాష్ట్ర ప్రభుత్వంఎందుకు నిర్లక్ష్యంగా ఉంటున్నదో తమకు తెలియలేదని మితవాద కమ్యూనిస్టు శ్రీ జి. శివయ్య అన్నారు.

కృష్ణపట్నం అభివృద్ధికై కేటాయించిన నిధులు యింత వరకు ఖర్చు పెట్టనందుకు శ్రీ బి. రత్నసభాపతి (డి. ఎస్) విచారం వ్యక్తం చేశారు.

కృష్ణపట్నం రేవు అభివృద్ధికై కేటాయించిన మొత్తాన్ని ఆ రేవు అభివృద్ధికే కేటాయించాలని శ్రీ అప్పదాత మాధవరావు (జనసంఘం) అన్నారు.

ఆంధ్రలోముఖ్యమైన రేవులన్ని ఇంకా హినస్థితిలోనే ఉన్నందునవిగుమతులన్ని మద్రాసునుండే జరుగుతున్నవని శ్రీ ప్రగడ కోటయ్య (కాం) అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో నుండి జరిగే ఎగుమతులన్నీ అధికభాగం గుంటూరు నుండే జరుగుతున్నాయి కాబట్టి వాడరేవుపు అభివృద్ధి చేయాలని ఆయన అన్నారు.

శ్రీ పోతుల గున్నయ్య (కాంగ్రెసు) ప్రసంగిస్తూ కలింగపట్నం రేవు అభివృద్ధికి చర్యలు తీసుకొనాలని విజ్ఞప్తి చేశారు.

భీమునిపట్నం, కళింగపట్నం రేవులను అభివృద్ధి చేయాలని శ్రీ కృష్ణమూర్తి (డి.ఎస్) అన్నారు.

రేవుల నిధిని సమాహార నిధిలో విలీనాన్ని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, శ్రీ పూల సుబ్బయ్య వ్యతిరేకించారు.

శ్రీయుతులు ఎన్. రాములు, వి. సి. కేశవరావు, గంట్లానా సూర్యనారాయణ, పానుగంటి పిచ్చయ్య, కె. మునిస్వామి కూడా ప్రసంగించారు.

—:o:—

'ఢిల్లీ' చేరిన నర్యానా గోధుమలు

దిగుమతి సౌకర్యాలు లేవు: ఎగుమతి జరుగని వైనం

చండీఘర్, జులై 4 : హర్యానా సుంచి ఢిల్లీ పంపవలసిన గోధుమను రైల్వేవాగన్‌లకు ఎగుమతి చేయడం నిలువుదల చేశారు. వీటిని ఢిల్లీలో దింపుకోడానికి భారత ఆహార సంస్థవారు తగు ఏర్పాట్లు చేయనందువల్ల హర్యానాలోనే నిలువు చేయవలసి వచ్చింది అని హర్యానా ఆహార సప్లయి శాఖ అధికారి ఒకరు వెల్లడి చేశారు. ప్రస్తుతం ప్రతిదినము కొంత గోధుమను లారీలలో పంపటం జరుగుతున్నది కాని ఢిల్లీలో యీ కొంచెం సరుకునిదింపుకుండికి కూడా ఏర్పాట్లు లేవు అని ఈ అధికారి అన్నారు. కనీసం 48 వేల టన్నులగోధుమ హర్యానాలో పడివున్నది అనివారు చెప్పారు.

—:o:—

పోలీసులకు జడిసి విషం తీసుకున్న వ్యక్తి

హైదరాబాద్‌లో పాలవాని మరణం

హైదరాబాద్, జులై 4 : గృహదహనాలకు సంబంధించిన కేసులో పోలీసులు తనపై దర్యాప్తు జరుపుతున్నారని తెలిసి ఒక పాల వర్తకుడు సల్లుమందు పుచ్చుకున్నాడు. ఆసుపత్రిలో మరణించాడు.

పోలీసులు తలుపు తట్టగా జంగయ్య అనే ఆ వ్యక్తి తలుపు మూసుకున్నాడు. అతడు జయిటికి వాంతి చేసుకుంటూ వచ్చాడు.

సల్లుమందు పుచ్చుకున్నట్లు మరణ వాంగ్మూలంలో అతను అంగీకరించాడు. అతని ఇంట్లో టిక్—20 సీసా పోలీసులుకుధొరికింది.

జనసంక్షేమ శాఖచే వివిధ వారోత్సవాలు

శాసనసభలో మంత్రి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జులై 4 : జన సంబంధ శాఖను పునర్వ్యవస్థీకరించే పథకం కింద రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ వారోత్సవాలు, ఉగాది ఉత్సవాలు శిశు సంక్షేమ వారోత్సవాలు జరుపబడినవని జనసంబంధశాఖ మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ నేడు శాసనసభలో వెల్లడించారు.

శ్రీమతి ఈశ్వరీబాయ్ ప్రశ్నకు జవాబు చెబుతూ జనసంబంధశాఖ కాశ్మీరు దక్షిణదేశ యాత్రలను కూడా ఏర్పాటు చేసిందని అన్నారు.

రాష్ట్రంలో జరుగుతూన్న అభివృద్ధి కార్యక్రమాల గూర్చి డాక్యుమెంటరీలు తయారు చేయించి గ్రామాలలో ప్రజలకు చూపెటటానికి కూడ జనసంబంధశాఖ చర్యలు తీసుకొన్నదని మంత్రి తెలిపారు.

గ్రామాలలో గుడులు గోపురాలపై డాక్యుమెంటరీలు ప్రదర్శించడం తప్ప వ్యవసాయ అభివృద్ధి పనుల సంపద వంటి వాటిపై చిత్రాలను చూపెట్టడం లేదని శ్రీ ఎస్. రాఘవరెడ్డి ఫిర్యాదు చేశారు.

వ్యవసాయాభివృద్ధికి సంబంధించిన డాక్యుమెంటరీలను కూడా గ్రామాలకు పంపిస్తున్నామని శ్రీ లక్ష్మణ్ అన్నారు.

ప్రభుత్వం ప్రచురిస్తున్న ఆంధ్రప్రదేశ్ మాసపత్రిక శాసన సభ్యులకు అందచేయబడటం లేదని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఎం. రామచంద్రారెడ్డి అన్నారు.

ఆ మాసపత్రికను మంత్రులు చదువుకొనడానికి బజారులో విక్రయించటానికి మాత్రమే ప్రభుత్వం ప్రచురిస్తున్నదా అని ఆయనప్రశ్నించారు.

పత్రికను అందరు శాసన సభ్యులకు పార్లమెంటు సభ్యులకు ఉచితంగా పంపిస్తున్నామనీ

పార్టీల మార్పిడి నిరోధానికి చర్యలు

ఉదకమండలం సమావేశంలో చర్చ

న్యూఢిల్లీ, జూలై 3: రాజకీయ పార్టీ మార్పిడిని నిరోధించేందుకు చట్టబద్ధమైన చర్యలు ఇతర చర్యలను గురించి జూలై 4, 5 తేదీలలో ఉదకమండలంలో సమావేశమవుతున్న అఖిల పక్ష, న్యాయవాదుల సంఘం పరిశీలిస్తుంది. ఈ చర్చలలో పాల్గొనేందుకు న్యాయశాఖామంత్రి శ్రీ గోవిందమీనన్ రేపు ఉదకమండలం వెడుతున్నారు. ఈ న్యాయవాదుల సంఘం సిఫార్సులను జూలై 14 న ఢిల్లీలో జరిగే సమావేశంలో పరిశీలిస్తారు.

పెద్దఎత్తున పార్టీల మార్పిడి జరిగినప్పుడు ఒక రాష్ట్రముఖ్యమంత్రి శాసనసభ రద్దుకు మధ్యంతర ఎన్నికలను కోరే అధికారు కలదా? అన్నది ఈ సమావేశం పరిశీలించవలసిన ప్రధానమైన అంశం.

ఫ్రెంచి బ్యాంకి రేటు పెంపుదల

పారిస్, జూలై 3: ఫ్రెంచి మంత్రివర్గం బ్యాంకు రేటును వెంటనే మూడున్నర శాతం నుంచి ఆయిదు శాతానికి పెంచాలన్న తనపిన్న యాన్ని నేడు ప్రకటించింది. 1965 ఏప్రిల్ 8వ తేదీన ఫ్రెంచి బ్యాంకు రేటు నాలుగు నుంచి 3 శాతానికి తగ్గించారు.

'వియత్నాం యుద్ధానికి హనోయ్‌దురాక్రమణే కారణం'

హారిమన్ విమర్శ: 1954 జెనీవా ఒప్పందాన్ని పాటించాలని సూచన

పారిస్, జూలై 3: ముగ్గురు అమెరికన్ పైలట్లను ఉత్తర వియత్నాం విడుదల చేసినందుకు పారిస్ శాంతి చర్చలలో అమెరికా ప్రతినిధివర్గ నాయకుడు ఆవెరల్ హారిమన్ హనోయ్‌కి అభినందనలు తెలిపారు.

హనోయ్‌చర్యవల్ల అమెరికా ప్రభుత్వం, ప్రజలు సంతోషించారని ఆయన తెలిపారు.

యుద్ధ ఖయిదీలుగా పట్టుబడిన ముగ్గురు పైలట్లను హనోయ్ విడుదల చేయడం శుభసూచకమని, హనోయ్ నైఖరిలో ఆశాజనకమైన పరిణామాలు వస్తున్నవని తమ రక్షణ మంత్రి క్లార్క్ క్లిఫర్డ్ కూడా ఇటీవల అన్నారని ఆయన నేటి సమావేశంలో చెప్పారు. నేటి చర్చలు మూడు గంటలపాటు జరిగాయి.

1954 జెనీవా ఒప్పందాన్ని గురించి హనోయ్ ప్రతినిధివర్గ నాయకుడు ఫ్యాన్ థుయి ఇచ్చిన వివరణ చారిత్రక వాస్తవాలను తప్పుదూన చిత్రించినట్లు వున్నదని, ఉత్తర వియత్నామ్, దక్షిణ వియత్నామ్‌పై జరిపిన దురాక్రమణను సమర్థించే వుద్దేశంతోనే హనోయ్ తప్పుడు వ్యాఖ్యానం చేసిందని హారిమన్ అన్నారు.

దక్షిణ వియత్నామ్‌లో ఉత్తర వియత్నామ్ సేనలు వున్నాయా లేదా అన్నదే ప్రస్తుత సమస్య అని, దీని అర్థం దక్షిణ వియత్నామ్ పై ఉత్తర వియత్నామ్ దురాక్రమణ చేసినట్లు కాదా అని ఆయన ప్రశ్నించారు.

దక్షిణ వియత్నామ్ ప్రజల ఉద్దేశంలో అమెరికా సేనలు, ఉత్తర వియత్నామ్ సేనలు పరాయివేనని అందుచేత ఈ రెండు సేనలు వైదొలగాలని వారు కోరుతున్నారని హారిమన్ అన్నారు.

ఉత్తరదక్షిణవియత్నామ్‌లప్రజలఅభిష్టాన్ని సారం రెండు దేశాల ఏకీకరణకు సంబంధించిన రాజకీయ పరిష్కారం కుదరాలని అమెరికా వాంఛిస్తున్నట్లు, ఆయన చెప్పారు.

అమెరికా, ఉత్తర వియత్నామ్ ప్రతినిధుల మధ్య నేడు జరిగిన సమావేశం పదకొండవది.

జోర్డాన్, ఇజ్రేల్ దళాల మధ్య కాల్పులు

టెల్‌అవీవ్, జూలై 3: ఇజ్రేల్, జోర్డాన్ దళాల మధ్య నేటి మధ్యాహ్నం జోర్డాన్ నది వద్ద కాల్పులు జరిగాయని ఇజ్రేలీ సైనిక ప్రతినిధి ప్రకటించారు.

దామియా వంతెన ప్రాంతంలో ఉభయ పక్షాల మధ్య తుపాకులు, మోర్టార్లతో కాల్పులు జరిగాయి.

జోర్డాన్ దళాలే ముందుగా కాల్పులు ప్రారంభించినవని, తమ దళాలు ఎదురుకాల్పులు జరిపినవని, ఎట్టి నష్టాలు సంభవించలేదని ఈ ప్రతినిధి తెలిపారు.

అమెరికా స్వాతంత్ర్య దినోత్సవం

రాష్ట్రపతి, ప్రధాని శుభాకాంక్షలు

న్యూఢిల్లీ, జూలై 3: అమెరికా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా భారత రాష్ట్రపతి డాక్టర్ జాకీర్‌హుస్సేన్ అమెరికా అధ్యక్షుడు లిండన్‌జాన్సన్‌కు, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, విదేశాంగమంత్రి డీన్‌రస్క్‌కు తమ శుభాకాంక్షలు తెలుపుతూ సందేశాలు పంపారు.

"అమెరికా స్వాతంత్ర్య దినోత్సవ శుభ సమయంలో నీకు, మీ ద్వారా మీ ప్రభుత్వానికి, ప్రజలకు మా హృదయ పూర్వకమైన శుభాకాంక్షలు తెలుపుతున్నాము. మన రెండు దేశాలమధ్య నెలకొనివున్న మైత్రి ఇకముందు కూడా కొనసాగగలదని, ఉభయుల ప్రయోజనాలకోసమేగాక, ప్రపంచశాంతి, సదవగాహనల కోసం మన మైత్రి మరింత వృద్ధి కాగలదని విశ్వసిస్తున్నాను" అని రాష్ట్రపతి తన సందేశంలో పేర్కొన్నారు.

బెర్లిన్‌కు రాకపోకలపై తూర్పు జర్మనీ ఆంక్షలు

రష్యాకు మిత్ర దేశాల నిరసన

మాస్కో, జూలై 3: బెర్లిన్‌కు రాకపోకలు జరుపడంపై తూర్పు జర్మనీ ప్రభుత్వం గత జూన్ 12 వ తేదీన విధించిన ఆంక్షలపట్ల మిత్రరాజ్యాలైన అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సులు నేడు సోవియట్ యూనియన్‌కు నిరసన తెలియజేశాయి.

బెర్లిన్‌కు స్వేచ్ఛగా రాకపోకలు జరగడంలో హామీ ఉండేందుకు చర్యలు తీసుకోవడంలో రష్యాకు కూడా అంతర్జాతీయ బాధ్యత కలదని తూర్పు జర్మనీ చర్య మళ్ళీ ఉద్రిక్తతలు పెరగడానికి కారణం కాగలదని ఈ మూడు మిత్రరాజ్యాలు రష్యాను హెచ్చరించాయి.

4వ ప్రణాళికపై త్వరలో చర్చ

వివిధ రాజకీయ పార్టీల నాయకులకు ఆహ్వానం

న్యూఢిల్లీ, జూలై 3: నాల్గవ ప్రణాళికను రూపొందించే విషయమై ఇష్టాగోష్ఠి చర్చలు వచ్చే కొద్ది వారాలలో ఢిల్లీలో జరుగనున్నవి. ఈ చర్చలలో పాల్గొన వలసిందిగా వివిధ రాజకీయ పార్టీల నాయకులకు ప్రణాళికా సంఘం ఆహ్వానాలు పంపింది.

నాల్గవ ప్రణాళిక రూపొందించడంపై అర్థవంతమైన చర్చలు జరగాలని తానుగాడంగా కోరుతున్నానని, అందుచేత ఈచర్చలకు సూచనలిచ్చ వలసిందిగా ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ గాడ్గిల్ అన్ని రాజకీయ పక్షాల నాయకులకు లేఖ వ్రాశారు.

ప్రణాళికను రూపొందించడంలో స్థూల మైన అవగాహన కుదరడానికి, ముఖ్యంగా ప్రణాళిక అమలులో సహకారం లభించడానికి వీలైన చర్చలు జరగాలని తాను అభిప్రాయ పడుతున్నానన్నారు.

దేశంలో వివిధ స్థాయిలలో ఇరాంటిచర్చలు జరిగితే ప్రణాళిక ముసాయిదాను రూపొందించి, ఈ ఏడాది చివరలో జాతీయాభివృద్ధి మండలికి సమర్పించడానికి ప్రణాళికా సంఘం కార్యక్రమం సులభతరం కాగలదని డాక్టర్ గాడ్గిల్ తన లేఖలో తెలిపారు.

డాక్టర్ గాడ్గిల్ ఈ క్రింది పార్టీల నాయకులకు ఆహ్వానాలు పంపారు:—

కాంగ్రెసు అధ్యక్షుడు నిజలింగప్ప, స్వతంత్ర పార్టీ అధ్యక్షుడు ఎన్. జి.రంగా, మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి పి.సుందరయ్య, మితవాద కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షుడు ఎస్. ఎ. డాంగే, ఎస్. ఎస్. పి. అధ్యక్షుడు ఎస్. ఎం. జోషి, పి. ఎస్. పి. చైర్మన్ ఎస్. జి. గోరే, జనసంఘం అధ్యక్షుడు ఎ. బి. వాజపాయీ, డి. ఎం.కె. ప్రధాన కార్యదర్శి, సి. ఎన్. అన్నాదురై, రిపబ్లికన్ పార్టీ చైర్మన్ డి. గయక్వాడ్.

అన్ని రంగాలలో జాతీయ సమైక్యతా ప్రచారం

నిపుణుల సంఘం ఏర్పాటుకు దేశీయాంగ మంత్రిత్వ శాఖ చర్యలు

న్యూఢిల్లీ, జూలై 3: జాతీయ సమైక్యతా సాధనకుగాను అన్ని రంగాలలోను తగు ప్రచారం చేసేందుకు నిపుణుల సంఘాన్ని ఏర్పాటు చేయాలని ఇటీవల శ్రీనగర్‌లో జరిగిన జాతీయ సమైక్య సాధన మహాసభ చేసిన తీర్మానాన్ని ఆచరణలో పెట్టడానికి దేశీయాంగ మంత్రిత్వ శాఖ చర్యలు ప్రారంభించినట్లు తెలియవచ్చింది.

ఈ నిపుణుల సంఘంలో కళాకారులు, చలనచిత్ర నిర్మాతలు, దర్శకులు, చలనచిత్ర రచయితలు, భారతీయ భాషల రచయితలు, జర్నలిస్టులు, ఆకాశవాణికు చెందిన ప్రతినిధులు సభ్యులుగా ఉంటారు.

ఈ సంఘాన్ని ఏర్పాటు చేసే విషయంలోను, దీని కార్య క్రమం విషయంలోను తగు సూచనలు చేయవలసిందిగా దేశీయాంగ మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ ఎల్. పి.సింగ్ కేంద్ర విద్యా మంత్రిత్వశాఖను, రేడియో, సమాచార శాఖను కోరారు.

ఈ మంత్రిత్వ శాఖల అభిప్రాయాలు తెలిసిన తర్వాత కమిటీ నిర్మాణంవిషయంలో ప్రధాని, దేశీయాంగ మంత్రి రుదిరూపమిస్తారు.

—:o:—

తుంగభద్ర రిజర్వాయర్ నీటి మట్టం

తుంగభద్ర డాం, జూలై 3: తుంగభద్ర రిజర్వాయర్ నీటి మట్టం నేటి ఉదయం ఆరు గంటలకు 1587.99 అడుగులు.

యుగోస్లావియాకు భారత్ ఎగుమతుల పెంపుదల

ఒప్పందంపై ఉభయ దేశాల సంతకాలు

న్యూఢిల్లీ, జూలై 3: యుగోస్లావియాకు భారత్ నుండి యితోధికంగా ఎగుమతులు చేయటానికి నిన్న సంతకాలు జరిగిన భారత్—యుగోస్లావియా వాణిజ్య ఒప్పందంలో అవకాశం కల్పించారు.

రెండు దేశాల ఆర్థిక సాంకేతిక సహకార సంఘం సమావేశం ముగిసిన తరువాత ఈ ఒప్పందంపై భారతదేశం తరపున వాణిజ్యమంత్రి శ్రీ దినేష్‌సింగ్, యుగోస్లావియా తరపున ఫెడరల్ కార్యదర్శి సభ్యుడు శ్రీ పరాన్ పెజిక్ సంతకాలు చేశారు.

భారత్, యుగోస్లావియా ఆర్థికసంబంధాలను లూ సంఘం సమీక్షించి, రెండు దేశాల మధ్య వాణిజ్య పారిశ్రామిక రంగాలలో సహకారం పెంపు చేయటానికి అవకాశాలను పరిశీలించింది.

సంతకాలు జరిగిన వెంటనే భారత వాణిజ్య మంత్రి శ్రీ దినేష్‌సింగ్ విలేకరులతో ఆర్థిక విషయాలపై యుగోస్లావియా లభికారులతో చర్చించటం సంతోషకరమని అన్నారు.

విదేశమార్కెటులలో రెండు దేశాల సంస్థలు సమష్టిగా వాణిజ్యం చేయటానికి యిప్పుడు వీలు కలిగిందని శ్రీ దినేష్‌సింగ్ అన్నారు.

భారత యుగోస్లావియా, యు. ఎస్.ఆర్. లైపై ఆర్థిక ఒప్పందంలో యిది ఒక మంచి దడుగు అని యుగోస్లావియా తరపున సంతకం చేసిన శ్రీ పెజిక్ అభివర్ణించారు.

భారతదేశం నుండి దిగుమతులు తక్కువగా ఉండటమే మన సమస్య. భారత్ నుండి హెచ్చు దిగుమతులు చేసుకొనటానికి రెండు దేశాలు కృషి చేయాలని నిర్ణయించాము అని ఆయన అన్నారు. (యు. ఎన్. ఐ.)

—:o:—

పాకిస్తు ఆందోళనలు: రష్యా సుముఖత

న్యూఢిల్లీ, జూలై 3: పాకిస్తాన్‌లో ఆందోళనలు విరమించేందుకు రష్యా ఇష్టపడినట్లు సుముఖంగానే వున్నట్లు కనిపిస్తున్నదని ప్రభుత్వ వర్గాల 'పాకిస్తాన్ టైమ్స్' పత్రిక పేర్కొంది.

పాక్‌లైనిక ప్రతినిధి వర్గం ప్రస్తుతం మాస్కోలో చర్చలు జరుపుతున్నది. ఈ చర్చలు జరిగినంత ప్రాధాన్యం కలదని, పాకిస్తాన్ టైమ్స్' పత్రిక మాస్కో విలేకరి వ్రాశారు.

పాక్ ప్రతినిధివర్గం చర్చల సారాంశం గా ఆ పత్రిక ఆందోళనలు సరళం చేయడానికి తగిన చర్యలు తీసుకోవలసి వస్తుందని ఆయన తెలిపారు.

పాకిస్తాన్‌చే భారత్ వ్యతిరేక ప్రచారం

న్యూఢిల్లీ నిరసన: తాష్కెంట్ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తున్నట్టు ఫిర్యాదు

న్యూఢిల్లీ, జూలై 3: భారత్‌లో ఇటీవల జరిగిన కొన్ని మత కలహాల సంఘటనలను అతిశయోక్తులతో అభివర్ణిస్తూ పాకిస్తాన్ తాష్కెంట్ ఒప్పందాన్ని ముప్పుత్రిప్పల్ ఉల్లంఘిస్తున్నదని భారత్ పేర్కొన్నది

పాకిస్తాన్‌కు భారత్ ఒక నిరసనపత్రం పంపుతూ భారత్‌లోని ముస్లింల పరిస్థితిపై పాకిస్తానీ నాయకులు చేసిన రెచ్చగొట్టే ప్రసంగాలను గురించి ప్రస్తావించినట్లు తెలుస్తున్నది.

అటువంటి భారత వ్యతిరేక ప్రచారం తాష్కెంట్ ఒప్పందం సుప్రీవానికి వ్యతిరేకమని, ఉభయ దేశాలమధ్య గల అపరిష్కృత వివాదాల పరిష్కారానికి ఇరాంటి ప్రచారం అవరోధం కలిగిస్తుందని భారత్ తెలిపింది.

—:o:—

ప్రధానితో ఆంధ్ర ముఖ్యమంత్రి చర్చ

న్యూఢిల్లీ, జూలై 3: బీహార్ గవర్నర్ శ్రీ నిత్యానందకనుంగో నేడు ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధిని కలుసుకున్నారు. బీహార్‌లో రాష్ట్రపతి పాలన విధించిన తర్వాత పరిపాలనా సంబంధమైన సమస్యలపై వీరు చర్చించినట్లు తెలుస్తున్నది.

నేడు ప్రధానమంత్రిని పారిశ్రామికాభివృద్ధి శాఖామంత్రి శ్రీ ఫక్రుద్దీన్‌అలీఅహ్మద్, ప్రణాళికాసంఘం సభ్యుడు శ్రీ వెంకటరామన్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి కూడా కలుసుకున్నారు.

పిల్లలకోసం తహతహ

అహమ్మదాబాద్, జూలై 3: ఇక్కడి ఆసుపత్రిలోని మూడు నెలల శిశువును 35 ఏళ్ల స్త్రీ నిన్న ఎత్తుకొని పోయింది. ఈ స్త్రీకి పిల్లలు లేరు. పిల్లలు కావాలన్న కోర్కె ఈమెకు ప్రబలంగా ఉంది.

శిశువు ఒక పోస్ట్‌మన్ కుమారుడు. శిశువు తల్లి ఆసుపత్రిలోని అవుట్ పేషెంట్ విభాగంలో చికిత్స పొందుతున్న సమయంలో ఈదొంగతనం జరిగింది.

శిశువును దొంగిలించిన స్త్రీపేరు శ్రీమతి గురిబెన్‌త్రిభువన్‌దాస్. ఈ దొంగతనాన్ని గురించి ఎక్కడో పోస్ట్ చేయగా పోలీసులు శ్రీమతి గురిబెన్ ఇంటికెళ్లి శిశువును స్వాధీనం చేసుకొని ఆ తర్వాత తల్లిదండ్రులకు అప్పగించారు.

మార్క్సిస్టు పార్టీనుంచి వాగిరెడ్డి బహిష్కరణ

వ్యాఖ్యానించడానికి నంబూద్రిపాద్ వైముఖ్యం

న్యూఢిల్లీ, జూలై 2: రాష్ట్ర ఐక్య సంఘటనలోని రెండు పార్టీలు పరస్పరం చేసిన కొన్ని ఆరోపణలు, ప్రత్యారోపణల వల్ల తమ ప్రభుత్వానికి ఎలాంటి ఆటంకాలు లేవని కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ నే డిక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ చెప్పారు.

ఈ విషయంపై ఐక్యసంఘటన సమన్వయ సంఘంలో ఏమి జరిగిందన్న ప్రశ్నకు సమాధానం ఇవ్వడానికి ఆయన నిరాకరించారు.

ఆంధ్ర ఉగ్రవాద నాయకుడు శ్రీ టి. వాగిరెడ్డిని అతివాదకమ్యూనిస్ట్‌పార్టీనుంచి బహిష్కరించడంపై వ్యాఖ్యానించడానికి శ్రీ నంబూద్రిపాద్ నిరాకరించారు. ఈ విషయమై తాపేవీ వ్యాఖ్యానించదలచుకోలేదన్నారు. దీని వల్ల కేరళలో ఎలాంటి ప్రభావము ఉండదన్నారు.

కేంద్రానికి వ్యతిరేకంగా జరిపే ఆందోళనను గురించి ప్రధానితో చర్చించారా అని అడుగగా, అలా ఎందుకు భావిస్తారు అని ప్రశ్నించారు.

మతతత్వ నిర్మూలనకు ఉద్దేశించిన చట్టబద్ధమైన చర్యలేమిటో తమకు తెలియవన్నారు.

—:o:—

సబా తీరంలో ఫిలిప్పీన్స్ నౌకలు

మలేసియా ప్రధాని ప్రకటన

కౌలాలంపూర్, జూలై 3: మలేసియా తూర్పు రాష్ట్రం సబాతీరంలో ప్రస్తుతం 24 గంటల "సన్నద్ధత"లో ఉన్న ఫిలిప్పీన్ నౌకాదళం నౌకలు, సైన్యముల సంచలనం మలేసియా జాగరూకతవహించి, కనిపెడుతున్నదని మలేసియా రాష్ట్రాధిక ప్రధాన మంత్రి తున్ అబ్దుల్ రజాక్ నేడిక్కడ తెలియజేశారు.

బ్యాంకాక్‌లో ప్రస్తుతం మలేసియా, ఫిలిప్పీన్‌ల మధ్య మూడోవారం జరుగుతున్న సదాస్సై తమకు హాక్కు కలదని ఫిలిప్పీన్సు చేస్తున్న వాదం గురించి—చర్చల తీరుతెనుకు ఉత్సాహ జనకంగా లేదని కూడా ఆయన పేర్కొన్నారు.

వారంవారం జరిగే మంత్రి మండలి సమావేశానంతరం విలేకరులతో ఆయన మాట్లాడుతూ సబా పరిస్థితిని జాగ్రత్తగా కనిపెట్టటం జరుగుతున్నదని అన్నారు.

"మాకు సైనికులు, నౌకలు అక్కడ ఉన్నవి. మా భద్రతకేమీ భయంలేదు." అని ఆయన అన్నారు.

—:o:—

ఆహార మండలాలు కొనసాగింపు

శ్రీ జగ్జీవన్‌రామ్ ప్రకటన

చండిగఢ్, జూలై 2: దేశంలో ప్రస్తుతపు ఆహార మండలాలు ఏర్పాటు కొనసాగగలవని కేంద్ర ఆహార మంత్రి శ్రీ జగ్ జీవన్‌రాం పేర్కొన్నారు.

ఇక్కడకు 25 మైళ్లలోని రూపార్‌లో మొన్న ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ శ్రీ జగ్జీవన్‌రాం ఆహార మండలాల వలన రైతులకు మంచి ధరలు రావటానికి వీలవుతుందన్నారు. మండలాలను రద్దు చేస్తే, ధాన్యం ధరలు పడిపోతాయని ఆయన చెప్పారు.

ఎరువుల ధరలు తగ్గించటం జరుగదని కూడా ఆయన స్పష్టం చేస్తూ, ఇప్పటికే ఎరువుల దిగుమతుల వలన కేంద్రానికి ఏటా రు. 37 కోట్ల నష్టం వస్తున్నదని తెలియచేశారు.

శ్రీ మొరార్జీ ఇరాన్ పర్యటన

న్యూఢిల్లీ, జూలై 3: ఉపప్రధానమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ జూలై 14 వ తేదీన ఇరాన్ పర్యటిస్తారు. ఆయన అక్కడ ఆరు రోజులు పర్యటిస్తారు.

ENGINEERING DEGREES AND DIPLOMAS

Applications are invited for the following courses of studies :-

1. A.M.I.E (INDIA) EXAM. COURSE-Equivalent to B.E. Degree. Highly suitable for P.U.C. candidates. Short Course for B.Sc's and Diploma Holders.
2. AUTOMOBILE ENGINEERING DIPLOMA COURSE (DAE).
3. AUTOMOBILE ENGINEERING DIPLOMA COURSE (LONDON)
4. CIVIL ENGINEERING DIPLOMA COURSE. (DCE)
5. L.C.E., L.M.E., L.E.E. (Madras and Andhra Pradesh)- Tutorial Classes for failed candidates and part time classes for employed candidates.
6. RADIO ENGINEERING DIPLOMA COURSE. (D. R. E.)

You may join our-
I. Regular day classes or
II. Part-time evening classes or
III. Postal tuition.

Admission qualification for all the courses is 11th std./ S.S.L.C./ H.S.C.-Failed candidates are also admitted to Courses in items 2, 3, 4 & 5 above.

FACILITIES OFFERED: Practical and Laboratory training and hostel accommodation.

The Oldest, Largest and the most efficient College of its kind. Read Prospectus for detailed information. (Established in 1949)

Send Re. 1/- by M.O. for prospectus and application form to:
The Principal, Madras College of Engineering,
No. 8, Ormes Road, Kilpauk, Madras-10.
C.G. Bindhu Madhava Rao, B.Sc., B.E., A.M.I.E. (India). Principal.

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్

విదేశములలో ఇంటర్వ్యూలు

విదేశములందు భారత సైంటిస్టులను, టెక్నాలజిస్టులను, ఇంజనీర్లను, డాక్టర్లను ఇంటర్వ్యూలు చేసి, ఇండియా ప్రభుత్వమునకు చెందిన వివిధ వర్గముల ఉద్యోగములో వారు యేయే ఉద్యోగములకు యోగ్యులగు వారుగా వుండగలరో తెలిసికొనుటకుగాను వారిని కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రిసర్చ్ వారి యాజమాన్యమున గల "సైంటిస్టుల పూల్" నందు చేర్చు కొనుటకుగాను యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వారు తీర్మానించి యున్నారు. ఈ ఇంటర్వ్యూలు లండన్ (బహుశః జాన్‌లో కూడా) నందు లూనంవత్సరపు కడపటి మూడు మాసములలో జరుపబడును. అటుపైన 1969 ఏప్రిల్, మే, జూన్ నెలలో ఒటావా మరియు వాషింగ్‌టన్ లందు జరుపబడును. ఇంటర్వ్యూలవిధానముల వివరములు, దరఖాస్తు ఫారములు వగైరాలు కార్యదర్శి, యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, ధోల్‌పూర్ హౌస్, న్యూఢిల్లీ—11 వారినుండి లేక విదేశములందలి ఇండియన్ మిషనులనుండి పొందవచ్చును. పూర్తి చేసిన దరఖాస్తు ఫారములు (ఎ) 12 ఆగస్టు 1968 వ తేదీకి మించక ఇండియన్ మిషనులకు లేక (బి) కార్యదర్శి, యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, ధోల్‌పూర్ హౌస్, న్యూఢిల్లీ—11 వారికి 19 ఆగస్టు 1968 తేదీకి మించకుండాను చేరవలసెను.

davp 68/162

ఉచితము
స్టెయిన్‌లెస్ స్టీల్ టీ చెంచా

విశేషమైన బహుమానము
మొదటి సారిగా—స్వేచ్ఛా క్రొత్త మీడియమ్ ప్యాకుతో

త్వరపడండి—స్టాకులు ఉన్నంత వరకు

మీ బట్టలను ఎంతో శుభ్రముగా, పరకలు లేకుండా తెల్లగా ఉతుకుకోండి. క్రొత్త మీడియమ్ ప్యాకు స్వేను నేడే కొనండి. దీనిలో ఒక స్టెయిన్‌లెస్ టీ చెంచా బహుమానముగా పెట్టబడింది!

బ్లూ స్వేలో ఎక్కువ శుభ్రపరచే శక్తి ఉన్న కారణముచే బట్టలను ఎక్కువ శుభ్రముగా, ఎక్కువ తెల్లగా శుభ్రపరుస్తుంది.

ఇంకో ఉచిత బహుమానము కావాలా?

క్రొత్త మీడియమ్ ప్యాకు స్వే కొనుక్కోండి. దానిలో ఒక స్టెయిన్‌లెస్ స్టీల్ పెద్ద చెంచా బహుమానముగా పెట్టబడింది!

SWY/68 TEL

వి. పెరుమాళ్ చెట్టి
డ్రాయింగ్ & షార్టుహాండ్ పెన్సిల్స్
ప్రపంచ ప్రఖ్యాతిపొందిన కోహినూర్—పెన్సిల్స్‌లో సాటిగా ఇండియాలోరయాలైనవి, తయారుచేయువారు: ది మద్రాస్ పెన్సిల్ ఫ్యాక్టరీ, మద్రాస్-1
ఆంధ్రప్రదేశ్‌కు సోల్ డిస్ట్రిబ్యూటర్సు:
ది ఉస్మానియా జనరల్ ఏజెన్సీ,
87 E & F, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్. (ఎ. పి.)

పికెట్స్: ది ట్రేడ్ ప్రమోటింగ్ కార్పొరేషన్
బకింగ్‌హాం సీటు, విజయవాడ-2.

వంచేరవంచేరవం
వంచేరవంచేరవం



"ఎగుమతికి వేలుగాని" బిన్నీ టవల్స్ తగ్గింపువెలలు

మీరు ఆశించే బిన్నీ టెర్రీ టవల్స్ ఒకటాలు ఎగుమతికి నిర్ణయించిన నిస్సంశయ విశిష్ట లక్షణాలను పొందలేదు. 'ఎగుమతికి నిరాకరింపబడిన' వవి ఎక్కువగా డిస్కౌంటు నిచ్చి మీకు అందజేస్తున్నాము.
సరకు తీరిపోకముందే దగిరి బిన్నీ డీలరుని సంప్రదించండి. సాదావి, తెలుపు చేయబడ్డవి, రంగులవి రకరకాలు అనేక శ్రేణులలో లభ్యమవుతున్నవి. మద్రాసు, ఆంధ్రా, మైసూరు, కేరళ ప్రదేశాలలో మాత్రమే లభిస్తాయి.
బిన్నీ తువ్వాళ్లు—మృదువైనవి, త్వరగా తడిని ఒత్తుకునేవి, పొడుపైనవికూడా.

AUTHORISED STOCKIST OF BINNY FABRICS
ఈ 'సైన్‌బోర్డు'ను ప్రకటించే బిన్నీ అధికారి నియుక్త కేంద్రపద్ధతుల మీ ఇష్టపరాలకు తెస్తుంది కాం.

BY-4885

గంటల పంచాంగం

శ్రీ శోభకృత్ సం॥ ఆషాఢ శు॥ దశమి: 19 గ॥ సం॥ జులై 5 శుక్రవారం శుక్ర: దశమి రా. 12.59 స్వాతి: రా. 12.20, వర్జ్యం: ఉ. 7.12 మొ 8.42 వరకు. తె. 5.27 మొదలు

1968 సం. జూలై 6 శనివారం భాను: ఏకాదశి రా. 10.6, విశాఖ: రా. 10.17, శే. వర్జ్యం: 6.55 వరకు రా. 1.53 మొ 3.19 వరకు

ఆంధ్రపత్రిక

ఒరులేయని మొనరించిన
వరవర యప్రియము తన వానంబువికగ దా
నొరులకు నవి సేయక నిన
మరయలదుము సరవ ధర్మవిధుల కెల్లన్.
మహాభారతము.

శ్రీ శోభకృత్ సం. ఆషాఢ శు. దశమి: శుక్రవారం

ప్రీవీ పర్సుల వ్యవహారం

—:o:—

తక్కిన అన్ని విషయాల సంగతి ఎట్లా ఉన్నా, మాజీ సంస్థానాధీశులకు ఇస్తూ ఉన్న ప్రీవీ పర్సులను రద్దుచేసే విషయంలో ప్రభుత్వము, కాంగ్రెసు వారు గూడా గట్టిగా పనిచేస్తున్నారు.' మరి ఇది కాంగ్రెసు వారి దశాంశ కార్యక్రమంలో ఒక అంశంగా ఉంది. ఆ దశాంశ కార్యక్రమాన్ని అమలు జరిపితే గాని సోషలిజం రాదని వారు అభిప్రాయంగూడా పడుతున్నారు. అంతేగాని, ఒక సమస్యయొక్క అనుపానులను గురించి విచారించి, దానిని ఎట్లా పరిష్కారంచేస్తే బాగుంటుందీ అన్న పద్ధతి, ఆలోచన పెయ్యవలసిలడ్డుణం ఈసిద్ధాంత జాలముందు నిర్వీర్యం అయిపోతున్నది. దేశం బహుళకాల సమస్యలను ఎదుర్కొంటూ ఉండగా— ఇది — ఈ ప్రీవీ పర్సుల సమస్య ఏదో ఉపద్రవకరమైన సమస్య అయినట్లు ఆలోచనలు జరిగిదం, నిర్ణయాలదాకా పోవడం అన్నీ జరిగిపోతున్నాయి.

మాజీ సంస్థానాధీశులకు సంబంధించి రెండు విషయాలు ఉన్నాయి. ఒకటి వారికి ఇచ్చి ఉన్న గౌరవ సౌకర్యాలు, రెండవది ప్రీవీ పర్సులు. ఈ రెండు రకాల ఏర్పాట్లను రద్దు చెయ్యడానికి ఇప్పుడు భారతప్రభుత్వం నిర్ణయించుకున్నది. ముందు గౌరవ సౌకర్యాలను ఎత్తివేస్తారట. వీని వెంటనే రద్దు చెయ్యడం జరుగుతుందని, ప్రీవీ పర్సులను రద్దుచేసే పద్ధతి దశల వారీగా జరుగుతుందని చెప్పబడుతున్నది.

ఈ అన్నింటికి సంబంధించి దేశీయాంగ శాఖవారు కేంద్ర న్యాయశాఖ వారితో ఆలోచించి ఒక పథకాన్ని తయారు చేశారు. ఆ పథకం కేంద్ర మంత్రి మండలి తాలూకు అంతరంగిక వ్యవహారాల సంఘం చర్చించింది. ఇక ఇప్పుడు ఈ పథకాన్ని అమలులో పెట్టడానికి ప్రయత్నాలు ప్రారంభం అవుతాయి.

అయితే ఇంతకుముందు దేశీయాంగ మంత్రి మాజీ సంస్థానాధీశుల సంఘంతో యీ సమస్యలను గురించి మంతనాలు సాగించి ఉన్నారు. ఆ మంతనాలలో ఏమి నడిచిందో సవివరంగా తెలియదు గాని. ఒకరికి ఒకరికి మధ్య పెద్ద అవగాహన కుదిరింట్లు మా[illegible] కనిపిస్తే [illegible] లేదు అందువల్ల ఇక మా ఆస్తులకు లాభం లేదని ప్రభుత్వం ఇప్పుడీ కర్ణయానికి వచ్చేసి, అది అమలు జరిగడానికి అనువైన దస్త్రాలను సమకూర్చడానికి నిశ్చయించుకున్నది వలె కనిపిస్తున్నది.

ఇప్పుడు ప్రభుత్వం తన ఉద్దేశ్యం ఏమిటో జనానికి తెలియజెప్పడం ప్రధానలక్ష్యంగా పెట్టుకొన్నట్లు తోస్తుంది. ఇందుకు కారణం లేకపోలేదు. దేశంలో కొన్ని పార్టీలు, అధికారంలో ఉన్న కాంగ్రెసు పక్షంలో కొందరు సభ్యులుగూడా ఈ విషయంలో చాలా తొందరపడుతున్నారు. ఇప్పుడు ఈ రెండురకాల వర్గాల ఆలోచనలు ఒక పద్ధతికి చెందినవే అని కూడా అనలేము. కొన్ని సమస్యలు అధికారంలో ఉన్న సమస్యని ఇబ్బందిలో పెట్టడానికి ఈ అంశాలను ఉపయోగించుకున్నట్లు తోస్తుంది. కాని కాంగ్రెసువారిలో కొందరు ఇది ఏదో సోషలిస్టు కార్యాచరణంలని అనుకొంటున్నట్లు చెప్పడానికి ఆస్కారం ఉంది. ఇప్పుడు ఇంతే ఉన్నా, పార్లమెంటులో ప్రవేశపెట్టిన ఒక బిల్లుని తిట్టుకోడానికి గూడా ప్రభుత్వం ఈ రకమైన ఆలోచనలో పడిపోయిందేమో సనిగూడా చెప్పవచ్చు.

అంటే ఈ మాజీ సంస్థానాధీశుల గౌరవపౌకర్యాల వెనుక, ప్రీవీపర్సుల వెనుక పెద్ద చరిత్ర ఉంది. ఇప్పుడు దానిని విస్మరించేద్దా మనుకోవడం ఎలువంటి విషయమో చెప్పనక్కరలేదు అనిగాక, ఈ 20ఏళ్ళనుంచి లేని ఆలోచన కాంగ్రెసు వారికి 1967 జనరల్ ఎన్నికల అనంతరమే ఎందుకు వచ్చిందన్న చిక్కు ప్రశ్న గూడా ఇప్పుడు ఒకటి ఉంది. కాంగ్రెసువారి సోషలిజం కవడిలో ప్రారంభం అయిన అలజడి కంటుంచీ ఇందుకు సంబంధించి కాంగ్రెసు వారు ఏమి జరుపకుండా ఎందుకు ఊరుకున్నారన్నదిగూడా ఇంకో ప్రశ్న ఉంది. వీనిని అన్నింటినిముందు పెట్టుకు ఆలోచిస్తే, ఇప్పుడు కాంగ్రెసు వారేమి, కేంద్ర ప్రభుత్వంఏమి, పూర్తిగా సోషలిజం అమలుకోసం ఈ గౌరవ సౌకర్యాలపైన, ఈ ప్రీవీ పర్సులపైన కత్తికట్టలేదని చెప్పడానికి కారణం కనిపిస్తున్నది.

ఎందుచేతనంటే ప్రీవీపర్సుల రద్దువంటి చిట్కా పద్ధతులతో సోషలిజం ఆ పళంగా వచ్చి కూర్చోదు. పైగా ఈ రకమైన చిట్కాలకు, సోషలిజంకు ఉన్న సంబంధం కూడా చాలా తక్కువ. ఇప్పుడు ఈ విషయాన్ని ఎత్తివేయడం వల్ల రాజ్యాంగ సవరణం కూడా అవసరం కావచ్చు నంటున్నారు. ఏయే కారణాలను పురస్కరించుకొని, మాజీ సంస్థానాధీశులకు ఇచ్చిన సౌకర్యాలు మొదలైనవి ఉదహరించబడినాయో ఆ కారణాలను ఎట్టించుకో నవసరం లేని స్థితి ఏర్పడిపోయినట్లు అనుకుంటున్నారేమో తెలియదు ఆ విషయం ఎట్లా ఉన్నా, ఈ వ్యవహారం చప్పగా కాకుండా తేలుతుందా అని అనుమానించే వాళ్ళు కూడా ఉన్నారు. అయితే ప్రభుత్వం ఈ అన్ని సమస్యలను ఆలోచించకుండా తొందరపడుతుందా? కాబట్టి ఈ వ్యవహారం ముందు ఎట్లా నడుస్తుందో చూడాలి. ఒక్కటే ఇప్పటి [illegible] విషయం అని [illegible]

గోదావరి గట్టు

30 మైళ్ల మేర ఎత్తు పెంచే ఏర్పాట్లు

రాజమండ్రి, జులై 2: గోదావరి తూర్పు గట్టు రాజమండ్రినుండి పురుషోత్తపట్నం వరకూ 30 మైళ్లదూరము ఎత్తుచేసి వెడల్పుచేసి గట్టిపరచుటకు తక్షణ యేర్పాట్లు చేయబడినట్లు రాజమండ్రి సబ్‌కలెక్టరు శ్రీ ఆర్. పార్థసారథి గత ఆదివారం సాయంత్రం పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ, ఇందులోగాను గట్టుసాడవునా వున్న గ్రామ పంచాయతీలు ఒక్కొక్కటి రు. 5000—లు విరాళంగా యిస్తున్నారని తెల్పారు.

దేవస్థానంవద్ద పోలీసు వైర్లెస్‌సెట్టు యేర్పాటుచేసి ఎప్పటికప్పుడు గోదావరి వరద పరిస్థితి రాజమండ్రికి తెలిసే యేర్పాటు చేయబడుతోం దన్నారు.

ఆదనపుభూమి సేద్యం:— తాళ్లరేవు సంపింగుస్కీములో అంచనా చేసిన 13000 ఎకరాలకూ 8500 ఎకరాలు సాగులోకి వచ్చిందని తెల్పారు. అదనంగా—దినకొండేపూడి, వెంకటనగరం, లక్ష్మీదేవిపురం, కాటవరం, సంగరపూడి గ్రామాలలో 2500 ఎకరాలు త్వరలో సాగులోకి తేబడగలవని తెల్పారు.

పేరుగిరి సంపింగుస్కీముద్వారా ఇప్పటికి — 2500 ఎకరాలు సాగులోకిరాగా, మరొక 1100 ఎకరాలు యీ సం.రం అభివృద్ధి చేయబడుతుందనీ, వెంకటనగరం సంపింగు స్కీముద్వారా 1000 ఎకరాలు అంచనాకూ 175 ఎకరాలు ఈ సం.రం సాగులోకి వస్తుందని అన్నారు.

రామచంద్రపురం తాలూకా తాతిపూడి, పథకంద్వారా 5000 ఎకరాలు సాగుకుతాయికి చేయబడినట్లు చెప్పారు. (స్వ. వి)

— — —:o: — —

రేడియో, సమాచార శాఖ ఆలోచనలు

సంఘాలు పనిహీనంటిని రద్దుచేసేనిర్ణయం

న్యూఢిల్లీ, జులై 3: కేంద్ర రేడియో సమాచారశాఖ కార్యకలాపాలతో సంబంధం ఉన్న మొత్తం 42 సంఘాలలో 15 సంఘాలను రద్దు చేయాలని ఆ శాఖ నిర్ణయించుకున్నట్లు అధికారిత్య తెలియవచ్చింది.

మరో పన్నెండు సంఘాల స్వరూప స్వభావాలను, కార్యకలాపాలను మార్చాలనికూడా నిర్ణయించుకున్నారు.

ఆకాశవాణి కేంద్ర కార్యక్రమాల సలహా సంఘంలో ఇప్పటిదాకా లోకసభ ప్రతిపక్ష నాయకులకుకూడా సభ్యత్వం ఉంటుంది. అయితే ప్రతిపక్ష నాయకుడుగా ఎవరో ఒకరు గుర్తింపబడేదాకను, సభాపతిని, పార్లమెంటరీ వ్యవహారాలమంత్రిని సంప్రదించి లోకసభ సభ్యుణ్ణి ఒకరిని నామినేట్ చేస్తారు.

అలాగే రాష్ట్రాల రాజధాని నగరాలలో నడిచే కార్యక్రమాల సలహా సంఘాలలో, ఆయా రాష్ట్రాల శాసనసభల ప్రతిపక్షాల నాయకులకుకూడా సభ్యత్వం ఉంటుంది.

"దూర ప్రపంచాల" నుంచి మానవునికి సంకేతాలు?

గ్రీన్‌బాంక్ (పశ్చిమ వర్జీనియా), జులై 4: ఇంగ్లాండ్ కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయ ఖగోళ పరిశోధనాపేత్తలు పొయినేడాది రోదసిలోని గుర్తుతెలియని ప్రాంతాలనుంచి అందుకున్న రేడియో సంకేతధ్వనుల అర్థం, ఇనికి రెండూ కూడా యింకా భేదించలేని రహస్యాలుగానే వుండిపోయాయి. ప్రపంచవ్యాప్తంగా ఖగోళవేత్తలను, రోదసీ పరిశోధకులను యివి యింకా వేధిస్తున్నాయి.

శాస్త్రవేత్తలు రకరకాల వూహాగానాలు చేస్తున్నారు. ఈ సంకేతాలు సౌరకుటుంబానికి యింకా దూరంగాగల రోదసిలోనుంచి మరో వాసయోగ్యమైన లేదా నాగరికతగల గ్రహంనుంచి వస్తున్నాయేమోనన్న వాదనను కూడా శాస్త్రవేత్తలు బలపర్చుతున్నారు. కాని వీరు యిట్టి సంకేతాలు రావటానికిగల యితర కారణాలు కూడా చెబుతున్నారు. డా. కెన్నెత్ కెల్లర్‌మాన్ దూరగోళాలలో 'నాగరికత' అవకాశాలను కొట్టిపారవేయడానికి వీలులేదు అన్నారు.

అయితే యిది సూర్యమండలానికి దూరంగాగలనక్షత్రాలుశక్తినికోల్పోయి, చల్లారిన కారణంగా మామూలు భగోళం మారిరిగా తయారై యీ సంకేతాలను పంపుతూ వుండవచ్చును అని కూడా శాస్త్రవేత్తలు భావిస్తున్నారు.

కాని డా. ఫ్రాంక్ డ్రేక్ అనే శాస్త్రవేత్త మాత్రం మరో అభిప్రాయంతో వున్నారు. ప్యూర్టొరికోలోని అమెరికన్ అబ్జర్వేటరీ అధికారి అయిన యీ ఖగోళవేత్త యీ మహావిశ్వంలో మరో నాగరికత వుండరాదనేదమే. ఉన్నా, యీ సంకేతాలు అట్టి నాగరికులు పంపకపోయి వుండవచ్చును. సౌరకుటుంబానికి, సౌరమండలానికిదూరంగా గల గోళంనుంచి వీటిని పంపడానికి ఎంతో యెక్కువ శక్తిగల తరంగ ప్రమాణాలను ప్రయోగించాలి. ఇట్టి దుర్వినియోగాన్నితెలివైనవారుచేయరు.

బ్రిటిష్ ఖగోళవేత్త డా. జెర్వార్డ్ లోవల్‌హ్రత్రం మొదటినుంచి, 14వ శతాబ్దినుంచి శాస్త్రజ్ఞులుగల దూర గోళాల నాగరికలపై నమ్మకం కలిగి వున్నారు. సౌరమండలాల వంటివి యీ మహావిశ్వంలో కొన్నికోట్లు వుండవచ్చును. వీన్లో కోట్ల సౌరమండలాల్లో కొన్ని భూగోళం వంటివైనా వుండవచ్చును అన్నది ఆయన నిశ్చయం. మొత్తంమీద ప్రపంచ వ్యాప్తంగా సంకేతాలను పంపకానే ఖగోళ వేధశాలలు "వెయ్యికళ్లతో" ఎదురుచూస్తున్నాయి. ఈ సంకేతాలు ఒక ఖగోళ నుంచి వస్తూవుంటే, దాని ప్రమాణం ఎంతైవుంటుంది అన్నది మీమాంస.

కాని నిజంగా యివి మరో గ్రహవాసులు పంపదల్చుకుంటే, యిదుకు వారికదే సిద్ధచక్షి పరిజ్ఞానం అపారంగా వుంటుంది. ఇట్టి దూర సంకేతాలు పంపటానికి మన భూమిమీద నున్న విద్యుదుత్పాదక కేంద్రాలన్నింటా ఉత్పత్తి అయ్యే కంటె కనీసం 10 వేల కోట్ల రెట్లు ఎక్కువ విద్యుచ్ఛక్తి అవసరమవుతుంది!! —ఈ సంకేతాలు క్రమంగా ఒక కాల వ్యవధి దాటి తర్వాత వస్తున్నాయి!

రాజకీయ పార్టీలకు కంపెనీల విరాళాల నిషేధం తగదు

ప్రస్తుత బిల్లును గట్టిగా ప్రతిఘటించాలని కాంగ్రెసు అధ్యక్షునకు పాటిల్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జులై 3

రాజకీయ పార్టీలకు కంపెనీల విరాళాలను నిషేధించే ప్రతిపాదనను గట్టిగా నిరోధించవలసిందిగా కాంగ్రెసు అధిష్ఠాన వర్గ ప్రముఖుడు శ్రీ ఎస్. కె. పాటిల్ కాంగ్రెసు అధ్యక్షునకు విజ్ఞప్తి చేశారు.

ప్రస్తుత అవారణకి నిజాయితీలోకూడిన ప్రత్యామ్నాయ మార్గం కనుగొనవలసిన ఈ విషయంపై ఇదివరకే పార్లమెంటులో ప్రవేశపెట్టబడిన బిల్లును ముందుకు సాగనివ్వరాదని కూడా శ్రీ పాటిల్ ఘాటుగా వ్రాసిన ఒకలేఖలో వాదించారు.

ఈనాడు కంపెనీలు రాజకీయ పార్టీలకు ఇచ్చిన విరాళాలు లెక్కచెప్పేవిగా ఉంది. ఆ విరాళాలపై ఎలాంటి ఆక్షేపణకు వీలులేదు. చట్టరీత్యా ఈ పద్ధతిని నిర్వహించినట్లయితే, రహస్యంగా వ్యవహారాలు నడుస్తాయి. ఆ పరిస్థితి సరికాత నక్కర్లేనిదనీ, దానివల్ల పెక్కు అవాంఛనీయ పరిణామాలు కలుగుతాయనీ పేర్కొన్నారు.

కొన్నిపాటి పద్ధతుల్లోద్వారా ఏ రాజకీయ పక్షం ఎన్నికలలో పాల్గొనడానికి తగినంత ధనం సమకూర్చుకోవడమే భావంతో శ్రీ పాటిల్ అదిసించి ఈ బిల్లును గట్టిగా వ్యతిరేకిస్తూనే ఉన్నారు. అయినప్పటికీ రాజకీయ పార్టీలు కంపెనీలపై ఆధారపడుతున్నాయనీ, పన్నింపులు చెల్లింపుద్వారా జరగడం, వాటిని తనిఖీచేసేటప్పుడు ఉండవలసిన ప్రస్తుత ఆధారంలో అస్పష్టత లేదనీ అయిన అభిప్రాయం.

కాంగ్రెసు కార్యకర్తల్ని సంప్రదించకుండా కంపెనీల విరాళాలను నిషేధించేందుకు బిల్లు తయారుచేశారని ప్రభుత్వం నిర్ణయించుకొన్నదన్న కూడా శ్రీ పాటిల్ వివరించినట్లు తెలుస్తోంది. ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చేముందు, విధానానికి సంబంధించిన సిగలా విషయాలలో మామిరిగా ఈ విషయంలో కూడా కార్యకర్తల్ని సంప్రదించి ఉండవలసిందని ఆయన భావిస్తున్నారు.

కార్యకర్తల అభిప్రాయాలు సహకారేనని నమ్మడం శ్రీ పాటిల్ ఈ విషయం ప్రస్తావించకపోవడం.

—:o:—

కొండ చరియ కూలి ఇద్దరికి గాయాలు

విజయవాడలో దుర్ఘటన

విజయవాడ, జులై 4: గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలవల్ల గత రాత్రి ఇక్కడ కొండ చరియ కూలి ఒక స్త్రీలో సరో ఇద్దరు స్త్రీలు గాయపడ్డారు. గాయపడినవారిద్దరిని అనుపతితో చేర్చారు. వారి పరిస్థితి ప్రమాదకరంగా ఉన్నట్లు తెలుస్తున్నది.

శిథిలాల కింద కూరుకు పనిపాయినారని భయపడిన ఇద్దరు పిల్లలు బతికిబయటపడ్డారు.

హిందూ మహాసముద్రం దీవులలో సైనిక స్థావరం

— అమెరికా చేతనవకాశాల పరిశీలన

వాషింగ్టన్, జులై 4:

విశాలమైన హిందూమహాసముద్ర ప్రాంతంలో సైనిక స్థావరాన్ని ఏర్పాటు చేయడానికి గల అవకాశాలను గురించి అమెరికా పడిపచ్చడం లేకుండా పరిశీలన సాగిస్తోంది.

హిందూ మహాసముద్ర ప్రాంతం ఒకప్పుడు బ్రిటిష్ సామ్రాజ్యం ఆధిపత్యం క్రింద ఉండేది.

సూయజుకు తూర్పు ప్రాంతంలో బ్రిటిష్ సైనిక ఉపసంహరణ మూలంగా ఏర్పడే భావిని భర్తీచేసే ఉద్దేశం ఏదీ లేదని అధికారులు పొక్కి చెబుతున్నారు.

హిందూమహాసముద్ర ప్రాంతాన్ని ఎక్కువ భాగం జనావాసాలుగాని దీవులను సర్వే చేయడంలోగల ఉద్దేశం, స్థావరం స్థాపనకుగల అవకాశాలు, అత్యవసర రక్షణ కార్యక్రమాల విషయంలో పరిస్థితుల ఆనుపానులను తెలుసుకోడం కోసమేనని అంటున్నారు.

మడగాస్కర్‌కు ఉత్తరంగా ఉన్న ఆల్డాబ్రా దీవిలో అమెరికా, బ్రిటన్‌లు కలసి ఒక స్థావరాన్ని నెలకొల్పాలని ఒకప్పుడు పథకం వేశాయి. నిజానికి ఆ పథకంక్రింద ఒక విమానాశ్రయాన్ని నిర్మించవలసి ఇంది. అత్యవసర పరిస్థితి అంటూ ఏర్పడిన పక్షంలో అమెరికానుంచి పాండే ఎస్. 111 స్టింగ్‌రేస్ విమానాలతో హిందూమహాసముద్ర ప్రాంతాన్ని రక్షించవచ్చునని బ్రిటన్ ఉద్దేశపడుతోంది. ఈ విమానం బ్రిటన్‌నుంచిగాని, పశ్చిమ లేదా మధ్యధరా ప్రాంతంలోని స్థావరాలనుంచిగాని సంక్లిష్ట ప్రాంతానికి త్వరితగతిని తరలించవచ్చునని బ్రిటన్ విశ్వసించింది.

50 అమెరికన్ ఎస్. 111 స్ట్రిక్కర్ భారీ బాంబర్ విమానాలకు ఇచ్చిన ఆర్డర్‌ను బ్రిటన్ ఈ ఏడాది ఆరంభంలో రద్దుచేసుకోవడంతో పై నమ్మకం పనికి అయిపోయినది. అంతేకాకుండా 1970 తర్వాత బ్రిటిష్ నావికాదళ సిబ్బంది హెడ్ బాంబర్‌లకు వారసులు ఉండరని తెలిసి.

అయినా ఎస్. 111 విమానాల విషయంలో కూడా హిందూమహాసముద్ర ప్రాంతంలో నిర్వహణ స్థావరం ఉండవలసిన అవసరం ఉన్నదని అమెరికన్ నిపుణులు భావిస్తున్నారు.

ఆఫ్రికా, ఆస్ట్రేలియాల మధ్య అంతర్జాతీయంగా రెండు స్థావరాలు ఉన్నాయి. ఒకటి హార్డీవులలోను, రెండవది సుమిత్రాలు నైరుతి దిశగా కొకొస్‌ఐలాండ్‌లోను ఉన్నది.

హిందూమహాసముద్రద్వీపంలో విమాన లేదా నౌకా స్థావరాలను ఏర్పాటు చేయడం అమితవ్యయంతో కూడుకున్న పని అని అధికారులు గుర్తించారు. ఈ దీవులలో చేటికి రేవులు లేవు. బ్రిటన్ స్థానంలో ప్రవేశించే ఉద్దేశాలు లేవని అమెరికా పైకి చెబుతున్నప్పటికీ, హిందూమహాసముద్రంలో ఏర్పడే భారీని పెద్ద సమస్యగా ప్రభుత్వం పరిగణిస్తోంది.

పశ్చిమాన ఆఫ్రికాలో ఇటీవల సోవియట్ యుద్ధ నౌకలు కన్పించినప్పటి నుంచి, ముఖ్యంగా సంవత్సరం క్రితం సూయజ్ కాల్వను మూసివేయడంవల్ల సూయెజ్ మార్గాలు హిందూమహాసముద్రం దక్షిణ ప్రాంతంలో దక్షిణాఫ్రికా చుట్టూ ప్రయాణం చేయవలసి రావడంలో ఈ సమస్య మరింత తీవ్రరూపం ధరించింది. (యు.ఎస్.ఐ.)

లాంచీ బస్సు ప్రమాదంలో ఇద్దరి మృతి

ఒంగోలు, జులై 2— గుంటూరునైపు పోవుచున్న ఒక లారీకి, ఎదేపైపు పోవుచున్న ఒక కారుకు జరిగిన ప్రమాదంలో కె. ఎ. కృష్ణన్ (డ్రైవరు), టి.ఎం.ద్రబాబు అనువారలు మరణించారు. శాంతిలాల్ అనే ఆలనికి గాయాలుకాగా ఒంగోలులో చేర్చారు. వీరు ఒంగోలు నుండి వ్యాపారస్తులు. వ్యాపారం నిమిత్తం గుంటూరు ప్రాంతం పోయిదుగా ఒంగోలుకు మరలారు 2 మైళ్ళ దూరమున ఒంగోలోద్దు నూరాద యీ ప్రమాదం జరిగింది. (యు. వి.)

గంగానగర్‌లో ప్రశాంత పరిస్థితి

51 మంది అరెస్టు

గంగానగర్ (రాజస్థాన్), జులై 4: గంగానగర్‌లో విన్న జరిగిన అల్లర్ల సందర్భంగా, అతివాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ జెనిరాల్ సహా 51 మంది అరెస్టు అయినారు. విన్న యిక్కడ జరిగిన రాజస్థాన్ పి. పి. సి. పూరేగింపుపై రళ్లు రువ్వడం, రోడ్డు రవాణా సంస్థలు చెందిన కొన్ని బస్సులకు నిప్పంటించడం జరిగింది.

ఉర్దూశిరస్త్రాణాలు పోలీసులు నగరంలో గస్తీ తిరుగుతున్నారు. పరిస్థితి అదుపులోనే వున్నదని అధికారులు చెప్పారు.

దుకాణాలు నేటి ఉదయం తెరవబడ్డాయి. కాని, నిన్న అరెస్టయిన ఎస్. ఎస్. పి. శాసన సభ్యుడు, తమ నాయకుడు అయిన శ్రీ కేదార్ శర్మను విడుదల చేయాలని కోరుతూ ఒక జనులిమిల్లులోని కార్మికులు సమ్మెచేశారు.

ఇదిలావుండగా నిన్న మధ్యాహ్నం రోడ్డు రవాణాసంస్థకు నిప్పుపెట్టబడినచోటికి రాజస్థాన్ రోడ్డురవాణాసంస్థ అధ్యక్షుడు శ్రీ జ్వాలాప్రసాద్‌శర్మ కొందరు విలేకరులను వీనికి వెళ్లారు. ఆస్థలం యిక్కడికి సుమారు 9 కిలోమీటర్ల దూరంలో వుంది.

కొందరు 'గూండాలు' ఈ ప్రయాణికుల బస్సును ఆపి, ప్రయాణికులను దిగిపొమ్మని బస్సుకు నిప్పుపెట్టారని ఆయన ఆరోపించారు. ఆ గూండాలలో చాలాభాగం స్థానిక బస్సు ఆపరేటర్ల కిరాయిగూండాలని ఆయన అన్నారు. రాష్ట్రంలోని బస్సురూట్లు కొన్ని ఇటీవల జాతీయం చేయబడ్డాయి.

నిన్నటి అల్లర్లవల్ల దెబ్బతిన్న మరొక తొమ్మిది బస్సులను, ఒక స్టేషన్ వాగన్‌ను కూడా ఆయన విలేకరులకు చూపించారు. రోడ్డురవాణాసంస్థకు 80 వేల రూపాయలు నష్టం వాటిల్లినట్లు అంచనా వేయబడింది.

తాము ఆ స్టేషన్‌వాగన్‌లో ప్రయాణిస్తున్నామనీ, సిబ్బంది జీతాలకోసం వెయ్యి రూపాయల విలువైన కరెన్సీనోట్లు కూడా అప్పుడు తమవద్ద వున్నవనీ, దుండగులచర్య కారణంగా నోట్లు కూడా దగ్ధమైపోయాయని ఆయన తెలిపారు.

ఎంతో సాహసం చూపి ఒక వాహనాన్ని రక్షించిన రోడ్డురవాణాసంస్థ వర్క్‌మేనేజర్ శ్రీ ఎస్. కె. శాస్త్రిని అయిదువందల రూపాయల బహుమతిగా యిస్తున్నట్లు శ్రీ శర్మ ప్రకటించారు.

స్వశక్తిపై ఉక్కు ఫాక్టరీలు

నవ పేజీ తరువాయి

మన వ్యవసాయిక కార్యకలాపాలను, పరిశ్రమలను విస్తరించుకొనేందుకు ప్రయత్నిస్తున్నాం. ఇవి కొద్ది రోజులలోనో, సంవత్సరాలలోనో నెరవేరే కార్యక్రమం కాదు. ఇందుకు కొంతకాలం గడవాలి. అయితే ఇంతవరకు మనం జరిపిన కృషి మొత్తంమీద ఫలప్రదమైందనే నా భావం" అనికూడా ఆయన అన్నారు.

దుర్గాపూర్ ఉక్కు కర్మాగారానికి అనుబంధంగా బ్రిటిష్ సహకారంతో నిర్మించబడిన స్కెల్స్ మిల్లుకు సుమారు రు. 7 కోట్లు ఖర్చు అయింది. ఈ అంచనాలో రు. 2.7 కోట్లు మేరకు విదేశీ మారకద్రవ్యంకూడా నేరింది.

ఈ మిల్లు ఏర్పాటు కావడంవల్ల స్కెల్స్‌కు సంబంధించి దేశం అవసరాలను చాలావరకు తీర్చగలుగుతుంది దుర్గాపూర్ ఉక్కు కర్మాగారం భావిస్తోంది.

భారీయు డిజైనర్లు, ఇంజనీర్లు ఈ మిల్లును డిజైన్‌చేసి, నిర్మించినందుకు తాము సంతోషిస్తున్నామని శ్రీ దేశాయ్ తెలిపారు.

దినఫలం

సూతన వ్యవహారాలకు: జులై 5 శుక్రవారం మంచిది. 6 శనివారం తిథి మంచిది. నక్షత్రం మంచిదికాదు.

ప్రయాణాలకు: జులై 5 శుక్రవారం తిథి మంచిది. నక్షత్రం సామ్యం (గదా యోగం మంచిదికాదు) 6 శనివారం తిథి మంచిది. నక్షత్రం మంచిదికాదు. (పుష్య యోగం మంచిది.)

(వర్జ్యమును, దుర్ముహూర్తమును గమనింపవలెను)

జన్మదినఫలం: జులై 5—గ్రహబలం అనుకూలంగా ఉంది. వృత్తి వ్యాపారాల్లో ఇదివరకు ఏవో కారణంవలన ఆగిపోయిన వ్యవహారాలను ఇప్పుడు లాభదాయకంగా పూర్తిచేయగలరు. కొన్ని వ్యవహారాల్లో మీ కంటే పెద్దవారుకూడా మీ సహకారాన్ని కోరవలసి వస్తుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు మొత్తంమీద లాభిస్తాయి. ఉద్యోగంలో మీ కృషిని అధికారులు గుర్తించగలరు. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాల్లో అధిక వ్యయం జరుగుతుంది. విద్యార్థులు మంచి మార్కులతో కృతార్థులు కాగలరు.

5_7_1968 శుక్రవారం

శ్రీ నం. 1890 ఆషాఢ మాసం 14

మేషం

భాగస్వాములతో కలసివేసే వ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి. మాతన వ్యవహారాలు ప్రత్యామ్నాయకరంగా ఉంటాయి. కుటుంబ సంతోషం లభిస్తుంది. ఆర్ద్రా నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే బాగా ఉంటుంది.

వృషభం

ఇతరులమీద ఆధారపడి ఏ వ్యవహారమూ ప్రారంభించడం తగదు. రాజకీయ వ్యవహారాల్లో ప్రతికూల సంకలనం పెరుగుతుంది. అధిక వ్యయం జరుగుతుంది. రోహిణి నక్షత్రం జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

మిథునం

వ్యాపారంలో ప్రయోజనంగల వ్యక్తులను కల్పుకుంటారు. సాహసముతో కూడిన వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. మాతన విషయాలను తెల్పుకుంటారు. ఆర్ద్రా నక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉండదు.

కర్కాటకం

సామాన్యమైన పనులకుకూడా విశేషమైన కృషి చేయవలసి వస్తుంది. ఆర్థిక వ్యవహారాల్లో సొగసూటాలు తగవు. స్థిరాస్తి వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. ఆశ్లేష నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

సింహం

వృత్తిలో సాటివారి పోటీని ఎదుర్కొని అనుకూలతను సాధించగలరు. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభించగలవు. సంతోషకరమైన వార్తలను వింటారు. మఘా నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే బాగా ఉంటుంది.

కన్య

వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్పుకుంటారు. మాతన వ్యవహారాలు ప్రత్యామ్నాయకరంగా ఉంటాయి. కుటుంబ కార్యక్రమాలు సంతృప్తికరంగా నెరవేరతాయి. ఉత్తరా నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే బాగా ఉంటుంది.

తుల

వృత్తి వ్యాపారాల్లో ఇదివరకు ఏర్పడిన చికాకులు తొలగిపోతాయి. సాంఘిక వ్యవహారాల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది. ఆరోగ్యం బాగా ఉంటుంది. ప్రయాణాల్లో నష్టం చేస్తారు. స్వాతి నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

వృశ్చికం

అన్ని వ్యవహారాల్లోను ఆకస్మికంగా చికాకులు ఏర్పడతాయి. ఆరోగ్యం బాగా ఉండదు. కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. శత్రుకార్యాలు నెరవేరతాయి. జ్యేష్ఠా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

ధనుస్సు

వ్యాపారంలో ఆదాయం బాగా ఉంటుంది. సమయానికి ఏదో ఒక విధంగా డబ్బు చేతికి వస్తుంది. విద్యా వైద్యాదిన రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. ఆరోగ్యం బాగా ఉంటుంది. పూర్వాషాఢ నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

మకరం

వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్పుకుంటారు. అధికారులవలన జరుగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరతాయి. బంధువులకు సహాయం చేస్తారు. ఉత్తరాషాఢ నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే బాగా ఉంటుంది.

కుంభం

ఇతరులకు రావలసిన అప్పులు వసూలవుతాయి. వ్యవహారాల్లో ఆటంకాలు అధిగమిస్తాయి. కొత్త పనులు ప్రారంభిస్తారు. ఆరోగ్యం బాగా ఉంటుంది. ధనిష్ఠా నక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉండదు.

మీనం

లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం వచ్చే పరిస్థితి ఏర్పడుతుంది. వ్యాపారంలో శ్రమ కలుగుతుంది. ఆరోగ్యం బాగా ఉండదు. అధిక వ్యయం జరుగుతుంది. రేవతీ

అవీ - ఇవీ - అన్నీ

తారాబలం-ఆదరణ

హిందీ, తెలుగు, బెంగాలీలని భాషాభేదాలు లేకుండా అన్ని భాషలలోను చలనచిత్ర రంగంలో తారాబలం అని ఒకటుంది. తారలది ఏనుగు దాహమని నారదుడి కూడా ఒకటుంది. ఇవతలికి వచ్చి తారలు యింత యిమ్మంటున్నారు— అంత యిమ్మంటున్నారు— అని వాపోయే నిర్మాతలే వాళ్ళు లోపాయికారిగా దప్పుడూ, వారి గొంతెమ్మకోర్కెలన్నీతీరుస్తూ యించుమించు వారి చేత కీలుబొమ్మలై వర్తిస్తూ వుంటారని —ఫీలిం రంగంలోని వారే అన్నకలేదు— ఆ రంగంలో వాస్తవ కూస్తో పరిచయం వున్నవాళ్ళు కూడా చెబుతూ వుంటారు. అయినా ప్రేక్షకులలో బాగా నాటుకుపోయిన యీ తారల 'అప్పీలు' చిత్ర విజయానికి అంతో యింతో దోహదం చేస్తున్నందువల్ల తారల 'హెనాపలీ'ని తోసి రాజనటం ఎవ్వరితరమూ కాదేమో. ఇప్పుడు కూడా తారల హెనాపలీని త్రోసిరాజనలేక దనట మేమిటి? వ్రేళ్ళ మీద లెక్కకు చాల సంతమంది కొత్త నటీనటులు వచ్చేశారు. కొత్త వాళ్ళలో చిత్రాలు పుంఖానుపుంఖాలుగా

నిన్నే పెళ్ళాడుతా' చిత్రంలో ఒక సన్నివేశం

దేశంలో అప్పుడే తారాబలం లేని చిత్రాలు కూడా 50 రోజుల ప్రమాణం ఒకటి ఏర్పడి పోతున్నది. ప్లాస్టిక్కుల్లాగా! అగ్రస్థాయి తారాబలం వున్న చిత్రాలకు సూర్రోజు నడక ప్రేక్షకులే లయితే 10 చిత్రాలు దాటినా యింకా కొత్తవారినే వుండిపోయి వారు నటిస్తున్న చిత్రాలకు 50 రోజుల పరుగు 'సైలు రాయి' అయి పోతున్నది. ఇది అంత ఆరోగ్య ప్రదమైంది కాదు. కొత్తగా రంగంలో గ్రీజు పెయింట్ రాసుకుని తెరకెక్కిన అదృష్టవంతులు పాత్ర జాగత్తగా ఆలోచించుకోవలసిన విషయం తాముఎందుకింకా 'తారస్థాయి'— ఇది కేవలం ప్రజలు దెప్పే దీర్పు సుమా— అందుకే లేక పోతున్నామెందుకు అన్నది తాపీగా ఆలోచించుకోవాలి? సాధారణంగా కొత్తవాళ్ళకి వుండే యీ యిబ్బందులను పరిశీలకులు విమర్శకులు కూడా దృష్టిలో వుంచుకుంటారు.— వుంచుకుని ప్రోత్సహిస్తారు కానీ కేవలం ప్రాత్సాహం పేరుతో 'ఏదుగుదల' లేని రీతి పొగిడి పాడు చేయరు. అది శ్రేయస్కరం కాదు. అదే అగ్రస్థాయి తారల విషయంలోనైతే విమర్శకుడు ఏ మాత్రం లోపాన్నయినా సహించడు. అది నజలు కూడా. చిత్రాల సంఖ్య కాని నిర్మాతం ప్రాపుకాని లేదా మరొక ఆర్థిక అంగబలం గాని— ఒక నటుని 'తార'గా ముద్రవేయలేవు. వెండి తెర మీద వచ్చినప్పుడు తీర్పు సామాన్య ప్రేక్షకుడు యిస్తాడు దాన్ని పొందిన అదృష్టవంతుడు, అది పొందడానికి శరీరాన్నీ, మనసునీ శ్రమపెట్టి పరిశ్రమ చేసిన నటుడు లేదా పని చేసిన నటీతార అవుతారు.

'బస్తీలో భూతం''లో కె. ఆర్. విజయ

తీస్తున్నవారున్నారు అన్న మాట కాదనడమేనా యిది? అన నప్పుడు గాని— తారం 'హెనాపలీ'ని ఎవరూ ఏమీ చేయలేదు. 'హెనాపలీ'ని మాత్రమే తొలిగించగలిగారు. పూర్తో అడుతున్న నాలుగు సినిమాల్లో రాపుల్లో ఏదో ఒక రాపును ఎంచుకునే ప్రేక్షకునికి కొత్త వాళ్ళ చిత్రాలను అందించారు. కొత్తవాళ్ళల్లో ఎవరికీ యీ తారాబలం యింకా పుష్కిగా సమకూరలేదు. మనం యిక్కడ నటులలోగాని 'నటీనటులలో గాని ప్రతిభ విషయంలోను, అందచందాల విషయంలోను తారతమ్యాలను, హెచ్చు తగ్గులను యింతమాత్రం ఎంచటం లేదు. అది యిక్కడ ప్రస్తావనకే రాదు. ప్రేక్షకుల ఆదరాభిమానాలెలా వుంటున్నాయి? అన్న విషయంలోనే— గల్లాపెట్టి దగ్గర చిత్రాలు పోయున్న లేక 'హిట్టు' రీపులెన్సుల మీద ఆధారంగా ఆలోచిస్తున్నాం. అంతే.

జనామోదం విచిత్రంగా వుంటుంది. అది పొందిన నటుడికి లేదా నటికి విజయపరంపర కూడా విచిత్రంగానే నడ్తూ వుంటుంది.

లోగడ ఒకసారి శ్రీ గుమ్మడి యీ విషయంలోనే ప్రస్తావన వచ్చినప్పుడు 'మాస్ అప్పీలు' చాలా ముఖ్యం అన్నారు. దీన్ని మనం 'గ్లామర్' అంటాం, పరలోకటి అనవచ్చు. ఇది యింకా అగ్రశ్రేణి నటీనటులమీదనే ప్రేక్షకులకు వున్నది అన్నది 'ముంజేతి కంకణం' లాగ కనపడుతున్నది.

పద్మనూరి శివాజీ ఎమ్. జి. యార్. అనున్న ప్రజారంజకుడు, ఆంధ్రలో ఎన్. టి. ఆర్. ఎన్. ఆర్. అనున్న ప్రజామోదాన్ని కాదనగల శక్తి పరిశీలకులకు ఎంతమాత్రం లేదు.

గోపీకృష్ణ కేశ సంపద

ప్రఖ్యాత నృత్య దర్శకుడు, నర్తకుడు గోపీకృష్ణ యిటీవల క్రాపింగ్ చేయించుకోడంలో అతని మిత్రులలో చాలా మంది పోల్చుకోలేక పోయారు. చాలామంది ఆశ్చర్యంతో ముక్కున వేలేసుకున్నారు. గోపీకృష్ణకు చక్కని గిరిజాల జుట్టు ప్రత్యేకత. అతని వయస్సు 32 సం.లు. పుట్టిన తర్వాత యిట్లా క్షురకర్మ చేయించుకోడం యిదే తొలిసారి మాత్రమేనట!

మొదట 11వ ఏట పుట్టుజుత్తు తీయించారు. తర్వాత 1956లో శాంతారాం చిత్రం 'ఝనక్ ఝనక్ పాయల్ బాజే' నటించడానికి క్రాపింగ్ చేయించారు.

తారాబలం వున్న చిత్రాలకు ప్రేక్షకులు యిస్తున్న విలువ కూడ యింకా అక్షరాలా అమలు అవుతూనే వుంది. అయితే కొత్త వాళ్ళ చేతా కొత్త వాళ్ళతో చిత్రాలు తీయడం అనేది జరుగకపోయిన పనులు లోనే పరిశీలించి ఎందుకు మార్పులకు లైన ప్రమాదాలు, ముప్పు, సంటిమారికి ప్రత్యేక ప్రేక్షకులను కలిగి వున్నాయి అనుకుంటున్నాం కూడా. అయితే ప్రయోగాత్మకంగా ఆదుర్దా పడేవారు చేసిన పొరపాటులు ప్రయోగం అనే పేరుతో తరువాత అయితే కొత్త చిత్రాలకు యీరోజు భయం రావటం లేదు. ఇప్పుడు నిజమైన అన్న మాటకి వారు అలవాటుపడి పోయారు. చిన్నారులు చిత్రాలు మెచ్చుకోవటం మాత్రం తమకు అవి 5, 6 వారాలు నడిగెత్తితే నిర్మాతకు పెట్టిపోతలు కుప్పలు రాకపోవచ్చును.

సినిమా తారలు పన్నులు ఎందుకు ఎగవేస్తారు?

సినిమా తారలు పన్నులు ఎగవేస్తారు అన్నది ఆశ్చర్యం ఏమీకాదు. కానివాళ్ళు పన్నులు ఎందుకు ఎగవేస్తారు ? అన్నది చాలా ఆసక్తికరమైన ప్రశ్న.

ఈ జిజ్ఞాస ముఖ్యంగా ప్రభుత్వాన్నే ఎక్కువగా పీడిస్తున్నది. కారణం ఫీలింగారలు ఎగవేసేది లేదా ఎగవేస్తున్నట్లు చెప్పబడుతున్న పన్నులు ఆదాయం పన్నులుగనుక దీనిపై పరిశీలనకు కేంద్ర ప్రభుత్వం ఒక సంఘాన్ని కూడా యేర్పాటు చేసింది. ఒక ప్రశ్నావళిని కూడా తయారుచేశారు. దీంలో వారు ఒక ఆసక్తికరమైన ప్రశ్న వేసుకుని పరిశీలించనున్నారు.

అసలు సినిమా తారల "వృత్తి కాలం" చాలా తక్కువ. ఇట్లా వారు ఆర్జిన చేసుకోగల 'కాలం' కొంచెం అవడానికి వారు పన్నులు ఎగవేయడానికి ఏ మాత్రం సమర్థం ఉన్నది అని వీరు ఆలోచిస్తున్నారు !

'బంగారు సంకెళ్లు'లో జమున

'బంగారుగాజులు'లో భారతి

'లవ్ పరేడ్'

చిన్న కథలను సినిమా తియ్యడం మన వాళ్ళకు యింకా అచుంబిత ప్రక్రియే. డిస్కో తియ్యగా చూశాం. మాస్ కథలు చూశాం. సత్యజిత్‌రాయ్ తీయగా చూశాం. ఇప్పుడు లవ్ పరేడ్ లో ఒకేసారి నాలుగు చిన్న కథల చిత్రణ చూస్తాం. ఇదిఅవడానికి కథానికల కోవలోకి వచ్చే చిన్న సంఘటనలున్న కథలేకాని యీ సంఘటనలు మాత్రం పెద్ద భయాన్ని కలిగిస్తాయి. నమ్మరాదురా ఆదరాన్ని అని ఒకరకమైన ప్రేక్షకులచేత అని పిస్తే— ఆడదాని మనసు లోతు తెలియంగ సాధ్యమా శ్రీ కృష్ణపరమాత్మకేనా తరమా అని మరికొందరికి అనిపిస్తాయి.

★ చలన చిత్ర సమీక్షలు ★

ఇలాంటి సంఘటనలు జరుగక పోవు. కాని వాటిని చిత్రాలుగా నిర్మించే స్వేచ్ఛత సాహసం కావాలి. శుభ చిత్రంలో కొంచెం పొరబడిని కూడా బోడించారు కనుక నిర్మాతలు మాకు దురుద్దేశాలు లేవు అని దబాయించవచ్చును కూడా. మొదటి కథలో పడుచు పెళ్ళాం ముసలి మొగుణ్ణి మరో వరుణంగా దగా చేయటం చూస్తాం. అంత ముసిలాడు మరీ పడుచు పెళ్ళాన్ని కట్టుకుంటే ఏమవుతుంది? అనే సానుభూతి కలిగించే తీరులోగాక, — సమ్మరాదురా అదన్నా అన్నట్లుగానే యీ చిత్రం సాగింది. ద్రవరో నడిచేవాళ్ళ కలలు వాస్తవం లెరనుండి ద్రవరో నడిస్తే మాత్రం కలలు నిజంఅవుతాయనడానికి లేదు. రెండో కథలో కనపడ్డ ఒకాని రీ యూనియన్ పార్టీలో సేధావులలో కూడా మీనకు గ్లైబం మామూలుగానే వుందని— యుడియోసింక్రసీ మీద నక్కని పొడిచే చేశాడు. కొంచెం బరువు కూడా లేకపోలేదు కాని స్వైబిలా కాకే సరి పరిణం. రాబోయేభర్త కోటీశ్వరుడేకాని స్త్రీ జిల్లా అతణ్ణి కళ్ళముందే జెల్లకొడుతుంది. గన కథలో యింటర్‌వెల్‌లోనే సంగీతజ్ఞుని రోగి రసికపిపాసు కూడా ఛీస్తి— పిలని ఎడుట 'దిమోరాలో భీతి' అన్నట్లు అగుపడుతుంది. ఆ మాటకొస్తే నాల్గవ కథ ఓటిలో కొంచెం ప్రేమ కథలాంటిది. లోలత విగ్రహం గోడవతల వున్న ఆత్మను కూడా చలింపజేయగలదు. ఆడది పరించి వస్తే ఎంత బాగుంటుందో యీ చిన్న కథ సచిత్ర వ్యాఖ్యానంగా అందిస్తుంది. అవీ కథలు. నటీ నటులంతా వాళ్ళు ఎలా నటించాలో తెలిసిన వాళ్ళు, నటీమణులంతా సిష్టవ ప్రమాణాలు గలవాళ్ళు. దర్శకునికి, ఫోటోగ్రాఫర్‌కి కూడా నీతికన్నా వినోదం చాలా ముఖ్యమన్న రహస్యం తెలుసు గనుక యీ రహస్యాలను మహారంజుగా చిత్రించగలిగారు. కాని యీ విషయాలు పరదాదార కోటింగ్ వున్న చేదుమాత్రలే. చిత్రం చూసిన తర్వాతఆలోచించవలసిగలగ వలయితరుకథల్లో కూడా వుంటుంది. సుమా! ముకేష్‌మూవీస్ వారి యీ చిత్రం విజయవాడ లీలామహల్‌లో ఆడుతున్నది.— నీరజీ.

దరకునిగా ఆదుర్తి ప్రతిభ

అక్కినేని—ఆదుర్తి కలసి యిదివరకు కొన్ని చిత్రాలను విజయవంతం చేశారు. బాబూ మూవీస్‌లో ఆదుర్తి అన్నపూర్ణాలో అక్కినేని భాగస్వాములు. శతదినోత్సవాలు—లాభాలు వీరి రాంధిసేషన్ బాగానే చేసుకున్నది. ఇద్దరూ కలసి ఒక చిత్రాన్ని ప్రయోగాత్మకంగా పాటలు లేకుండా తీశారు. దీనికి ఒక నీతి బద్ధ రాత్మకమైన చిత్రీకరణ దృక్పథం ఒక పడిగా ఎట్టుకున్నారు.

సుదిగుండాలకి మొదట్లోనే ప్రభుత్వం ఆదరణ లభ్యమైంది. బంగారునంది సత్కారం లభ్యమైంది. గల్లాపెట్టి దగ్గర ఘన విజయాలను కరతలామలకం చేసుకున్న 'మూగమనసులు' 'మిలన్' చిత్రాల దర్శక పరిధిలదుర్తి గౌరవార్థం యిటీవల ఆంధ్రా ఫిలిం ఛాంబర్ భవనంలో శ్రీ ఫిలిం (పంపిణీదారులు) అల్పాహారవిందు చేసినప్పుడు ఆదుర్తి ప్రయోగాత్మక చిత్రాలు తీయగల ఆత్మ స్థైర్యసాహసస్తోమతల నిచ్చినది ప్రేక్షకులే అని పేర్కొన్నారు. ఇదే చిత్రాన్ని పాటలు డ్యాన్సులు మొదలైన హా మూ లు కలబోసూ తీయగల అవకాశాలున్నా తాము అందుకు భిన్నంగా కళాత్మకంగా చిత్రీకరించి ప్రేమ ముందు ఉంచామన్నారు. హిందీలో మనోజ్‌కుమార్‌కు ఒక కొత్త తరహా చిత్రాన్ని కొత్త నటీ నటులతో తయారు చేసి యిచ్చిన శ్రీ సుబ్బారావు చక్రవర్తి చిత్రవారి మరొక ప్రయోగాత్మక చిత్రంబహుశా యీఅక్టోబర్ నుంచి ప్రారంభం చేయగలమన్నారు. ఇప్పటి చిత్రం కేంద్ర ప్రభుత్వ అవార్డు కొటికి కూడా వెళ్లిందని చెప్పారు.

ఈ లేటి విందులో శ్రీయుతులు నీలంరాజు వెంకటశేషయ్య, ప్రయోగ రసింహశాస్త్రి, తుర్లపాటి కుటుంబరావు, గోల్కొండ హనుమంతరావు ఆదుర్తి ప్రతిభను కొనియాడారు.

హిందీ 'బ్రహ్మచారి'లో ఒక దృశ్యం

పద్మినీ, రాగిణీలపై మలేశియా ఆంక్షలు

భారతీయ తారలు ప్రఖ్యాత నర్తకులు పద్మినీ, రాగిణి మలేసియాలో నృత్య ప్రదర్శనలు యివ్వడానికి వెళ్ళారు. వారిపై మలేసియా ప్రభుత్వం కౌలాలంపూర్‌ను వదిలి పోరాదని ఆంక్షలు విధించింది. ఈ సోదరీమణులు యిరువురూ మలేసియా యిన్‌కంటాక్సు డిపార్ట్‌మెంటుకు బాకీ పడ్డారట. ఈ విషయాన్ని యీ సోదరీమణులే ఒప్పుకున్నారు గాని యిలా తాము చేయరేదని, తమకు మోసం జరిగిందని వివరించారు.

అసలు జరిగినది యిలా వుంది: పద్మినీ, రాగిణి రెండు మాసాల క్రితం మలేసియాలో నృత్య ప్రదర్శనలు యివ్వడానికి వచ్చారు. కాని వీరి నృత్య ప్రదర్శనలు యివ్వడానికి ఉండి పోయారు.

అయితే యీ నృత్య ప్రదర్శనలు ఏర్పాటు చేసినారు పద్మినీ, రాగిణిలు కట్టవలసిన ఆదాయం పన్నులో సగం తాము భరిస్తామని మాట యిచ్చారట. కాని మాట తప్పారు. నృత్య ప్రదర్శన నిర్వాహకులు పన్ను కట్టడం మానేశారు.

ఈ విషయాన్ని పద్మినీ, రాగిణి స్థానిక పత్రికలకు యిచ్చిన యింటర్‌వ్యూలో మలేషియాలను వివరించారు. మొత్తం వీరు ప్రదర్శనల ద్వారా 8 వేల మలేసియా డాలర్ల ఆదాయం పన్ను యివ్వవలసింది. అందులో నాలుగువేలు యీ సోదరీమణులు చెల్లించి వేశారు కాని యిచ్చినమాట ప్రకారం ప్రదర్శన ఏర్పాటు చేసినవారు తతిమ్మా 4 వేల మలేసియన్ డాలర్లు చెల్లించటం యోగ్యమేశారు. ఐతే వీరు యిరువురు జారై ఒకటిలోగా యీ బకాయి చెల్లించి భారత్‌కు బయలుదేరే ఏర్పాట్లు చేసుకున్నారు.

ఈ యిద్దరూ 10 రోజుల క్రితమే మద్రాసుకు నౌక మీద బయలుదేరి ఉండవలసింది. వీరిట్లా అవస్యమైన కారణంగా 5 చిత్రాల షూటింగ్ ఆగిపోయింది.

'ఏడుమంత్రిపు సిరి'లో నాగిభూషణం, సూర్యకాంతం

"మినీ హాలీవుడ్"

పంజాబ్‌లో రుపార్‌వద్ద నిర్మించాలనుకున్న "మినీ హాలీవుడ్"కు రూప్‌నగర్ అని పేరు పెట్టారు. ఈ సంగతి కొంత వరకు పాటకులకు యిది వరకే యీ పేజీలో తెలియచేయటం జరిగింది. ఇప్పుడు దానికి రూపు రేఖలు తీర్చిదిద్ది నిర్మాణ కార్యక్రమం ప్రారంభిస్తున్నారు.

రుపార్‌లో వెంటనే ఒక కోటి అరవై నాలుగు లక్షల రూపాయలతో రూప్ నగర్ నిర్మాణం ప్రారంభ మవుతుంది అని పంజాబ్ ఆర్థిక మంత్రి యిటీవల ఒక పత్రికా విలేఖరుల గోష్ఠిలో ప్రకటించారు.

ఈ ఫిలింకానీలో ఒక స్టూడియో, ప్రొసెసింగ్, లాబొరేటరీలు, రికార్డింగ్ థియేటరు మున్నగు సకల సౌకర్యాలు ఉంటాయి.

ఈ రూప్‌నగర్ నిర్మాణం మూడు దశలలో మూడు సంవత్సరాలలో పూర్తి అవుతుంది అని మంత్రి చెప్పారు.

మొదటి దశతో సుమారు 69 లక్షల రూపాయల వ్యయంతో పూర్తి అవుతుంది. అప్పుడు చిత్రాల షూటింగ్ ప్రారంభం కావచ్చును.

ఇక్కడ పూర్తి చేసిన పోలులను 15 వందల రూపాయలకే అద్దెకు యిస్తారు.

బొంబాయిలో ఐతే 2250 రూపాయలు చెల్లించవలసి ఉంటుంది. ఇది రంగుల చిత్రాల విషయం. తెలుపు, నలుపు చిత్రాల విషయంలో అయితే బొంబాయిలో 1250 ఉండే అద్దెను యిక్కడ 900 రూ.లకు తగ్గిస్తారు.

తొలిదశ నిర్మాణంపూర్తి అయితేనే సారీనా పంజాబ్ ప్రభుత్వానికి 17 లక్షలు ఆదాయం వస్తుందిట.

అయితే యీ నిర్మాణ వ్యయంలో 44 లక్షల విదేశీ మారక ద్రవ్యం కావాలి.

దారుణవైషచిత్రాల్లో నటించరాదని తీర్మానం

హాలీవుడ్‌లోనే జూన్ 17వ తేదీన చాలా సంభ్రమాశ్చర్యకరమైన సంఘటన ఒకటి జరిగింది. 350 మంది దాకా ఫిలిం రంగంలో సంబంధం వున్నవారు ఒక తీర్మానం చేశారు. ఈ తీర్మానం చేసిన వారిలో తారలు కూడా ఉన్నారు. వీరంతా కూడా అతితీవ్రమైన దవుర్జన్యం, హింస, మొదలైనదృశ్యాలుండే చిత్రాలలో నటించబోమని అతిపచ్చిగా హింసను చూపడమేకాదు దాన్ని ప్రశంసించే దృశ్యాలున్నాసరే వాటిలో పని చేయటం బాయ్‌కాట్ చేస్తామని యీ తీర్మానంలో పేర్కొన్నారట.

ఇన్నింటి దారుణమైన చిత్రాల్లో "నటించము" అన్నవారిలో చాలా అగ్రశ్రేణి తారలున్నారు. ఉదాహరణకి మార్లన్ బ్రాండో, జాక్ లెమ్మన్, షెర్లీ వింటర్స్ లాంటివారంతా ఉన్నారు.

అయితే యిట్లాంటి చిత్రాలలో నటించే నటుడు అకాడమీ అవార్డు విజేత అయిన లీ మార్విన్ సంతకం పెట్టను అన్నాడు.

మీ వాకు మారికి లండన్‌లో చికిత్స

మీనాకుమారి 'జాండిస్' వ్యాధికి చికిత్స నిమిత్తం లండన్‌కు వెళ్లింది. ఆమెకు చికిత్స చేసిన నర్సింగ్‌హోం ప్రతినిధి ఒకరు కులాసాగా వుందని ప్రకటించారు.

నా త్సాయన కామ సూత్రాలమీద సినిమా !

ప్రపంచ ప్రఖ్యాతమైన భారతీయ ప్రాచీనవాత్సాయన కామసూత్రాలను వెండితెరపై కిఅనువదించాలనికయిటాలియన్ చలనచిత్ర దర్శకుడు ప్రయత్నాలు చేస్తున్నట్లు ప్రకటించాడు.

ఈచలనచిత్రకారునిపేరు జోసెప్పీ యుకొలెసి. ఈ మధ్యనే ఎల్.ఎస్.డి. మీద ఒక చిత్రం తీశాడు. బాగా ఆదాయం వచ్చింది. ఇదనికి డాక్యుమెంటరీలు తీయడంలోను, కొంత డాక్యుమెంటరీ, కొంత ఫీచరింగ్ గల చిత్రాలు తీయడంలోను మంచి అనుభవం ఉంది.

అమెరికాలో ఆకతాయితనం మీద, దక్షిణ సముద్ర ద్వీపాలలోని విచిత్రమైన పార్టీల మీద చిత్రాలు తీసిన వాడు.

కామ సూత్రాలను భారతదేశంలోను, ఆస్ట్రేలియాలో దేశాలలోను చిత్రీకరిస్తానని ఈ దర్శకుడు ప్రకటించాడు. వీటి మీద పరిశోధన చేయడం అవుతోందని, వీటి నిర్మాణంచాలా వ్యయ ప్రయాసలతో కూడుకుని ఉన్నదని అన్నాడు. నటీనటుల పేర్లు చెప్పలేదు.

విజయచిత్రా ప్రొడక్షన్స్

విజయచిత్ర ప్రొడక్షన్స్ అనే మాతవ సంస్థ వి. రామచంద్రరావు దర్శకత్వంలో హైదరాబాద్‌లో ఒక సాంఘిక చిత్రాన్ని నిర్మిస్తున్నట్లు తెలుస్తోంది.

బంగారు పంజరం

వాహినీ వారి బంగారు పంజరం చిత్రానికి 5 రీళ్ళు పూర్తి అయినట్లు తెలుస్తోంది. బి. ఎన్. రెడ్డి స్క్రిప్టు, డైరెక్షన్ నిర్వహిస్తున్న యీ చిత్రంలో వాణిశ్రీ నటిస్తున్నది. కోదండపాణి సంగీతానికి దాశరథి ఆరుద్ర నారాయణరెడ్డి పాటలు వ్రాశారు.

కమనీయమైన రంగులలో
PHONE 467
కంచి
ధర్మవరం
బెంగుళూరు
బెనారస్
పట్టుచీరలకు
లక్ష్మి జనరల్ స్టోర్సు చర్చిసెంటరోడ్డు
మరియు
M/S శిష్టాలక్ష్మీపతి శాస్త్రి కాంగ్రెస్ ఆఫీసురోడ్డు
శేలు, శారీస్ మర్చంట్సు, గవర్నరుపేట విజయవాడ-2

ఓవల్‌టీనులో లోలోపల ఆరోగ్యం, దారుఢ్యం, శక్తి వృద్ధి చేసే ముఖ్య వస్తువులన్నీ చేరి ఉన్నాయి. మీరు పాలలో ఓవల్‌టీన్ వేసినపుడు చక్కని రుచిని మించి దానిలో ఆరోగ్యం, దారుఢ్యం, శక్తి గూడా చేర్చుతున్నారు.
మధురమైన
ఓవల్‌టీను
తాగండి
పరిరోజు పరిరోజు పరిరోజు
OVALTINE
The Supreme Food Beverage
A scientifically prepared concentration combining strengthening and energy giving properties of ripe Barley Malt, Rich Creamy Milk together with valuable Mineral Phosphorides and Vitamins.
A.S.P. 1/1/77 Tel
ఓవల్‌టీన్ ఇండియాలో జనరల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ తయారుచేస్తున్నారు. ఎ. వాన్‌డర్ లిమిటెడ్, లండన్ వారి లైసెన్సు క్రింద. సోల్ డిస్ట్రిబ్యూటర్లు : హోల్టాస్ లిమిటెడ్

ఓవల్‌టీనులో లో పుష్టికరమైన
మాంసకృత్తులు, విటమినులు, ఫాస్‌ఫటైడులు,
తాజా మీగడపాలు, ఇంకా పక్వమైన
బార్లీనుంచి తయారు చేసిన మాల్టు ఉన్నాయి
నిజానికి ఆరోగ్యం, దారుఢ్యం, శక్తి
పెంపొందాలంటే మీకిదే కావాలి

"రష్యా సహాయం కొనసాగుతుంది"

హనోయ్, కైరోలకు బ్రిజ్నేవ్ హామీ

మాస్కో, జులై 3 : ఉత్తర వియత్నాం, అరబ్ మిత్ర దేశాలకు చేసిన వాగ్దానాలకు భంగం కలిగే రీతి సామ్రాజ్యవాదులతో రష్యా ఎటువంటి ఒప్పందాలు, కుదుర్చుకొనబోదని, రష్యా కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ లియునిడ్ బ్రిజ్నేవ్ హంగేరీ—సోవియెట్ మైత్రి సభలో ప్రసంగిస్తూ ఉద్ఘాటించారు.

"ఉత్తర వియత్నాంకు మా సహాయం కొనసాగుతుంది. ఇజ్రేలు పోరాటంలో అరబ్ దేశాలకు మా సహాయం అందుతుంది అని శ్రీ బ్రిజ్నేవ్ హామీ ఇచ్చారు.

"అమెరికాలో సమాజం విచ్ఛిన్నమవుతూ ఉన్నది. దిగజారిపోతూ ఉన్నది. అందుకే అమెరికా పాపాలకు పరిహారంగా మార్టిన్ లూథర్‌కింగ్, సెనెటర్ రాబర్ట్ కెనెడీల జీవితాలు వెలబోసింది" అని శ్రీ బ్రిజ్నేవ్ అమెరికాపై తీవ్రంగా విమర్శ సాగించారు.

సోషలిజం అనేది ఏ దేశం ఆ దేశానికిగాను నిర్ధారణకునేదేనన్న మాట అంగీకరిస్తూ ప్రాథమిక సూత్రాలు మాత్రం సోషలిస్టు దేశాలకు ఒకటిగా ఉండటం అవసరం" అని ఆయన అన్నారు.

క్రీడారంగం:

వింబుల్డన్ ఫైనల్స్: లేవర్, రోచ్‌ల పోటీ

సెమీఫైనల్స్‌లో గ్రేబ్నర్, యూష్‌లపై గెలుపు

లండన్, జులై 4 : వింబుల్డన్ ఓపెన్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ పోటీలలో ఆస్ట్రేలియా ప్రొఫెషనల్ ఆటగాండ్రు రాడ్ లేవర్ (నం 1 సీడ్) టానీరోచ్, (నం 15 సీడ్) లు పురుషుల సింగిల్స్ ఫైనల్స్‌కు చేరుకొన్నారు.

శుక్రవారంనాడు లేవర్, రోచ్‌లమధ్య ఫైనల్స్ జరుగుతాయి. గత 13 సంవత్సరాల వింబుల్డన్ చరిత్రలో, ఆస్ట్రేలియన్స్‌కు ఫైనల్స్‌లో పోటీపడటం ఇది ఎనిమిదవసారి.

నిన్న సెంట్రల్ కోర్టులో జరిగిన సెమీ ఫైనల్స్‌లో యిద్దరూ అమెరికన్ అమెచ్యూర్ ఆటగాండ్రను వోడించారు.

రాడ్ లేవర్ 75 నిముషాలపాటు అత్యంత సమర్థవంతంగా, ప్రతిభావంతంగా ఆడి వర్జీనియా (అమెరికా)లోని రిచ్మండ్‌కు చెందిన సీగ్రో సైనికోద్యోగి ఆర్థర్ యాష్‌ను 7—5, 6—2, 6—4 సెట్లతో వోడించాడు.

సీడింగ్‌లో 15వ వాడయిన టానీ రోచ్ న్యూయార్క్‌కు చెందిన క్లార్క్ గ్రేబ్నర్‌ను వోడించడానికి రెండుగంటల 20 నిముషాల వ్యవధి పట్టింది. అతడు గ్రేబ్నర్‌పై 9—7, 8—10, 6—4, 8—6 సెట్లతో గెలుపొందాడు.

అటు ప్రొఫెషనల్స్, యిటు అమెచ్యూర్స్ కంటి ఆడవానికి మొదటిసారిగా అవకాశంకల్గిన ఈ వింబుల్డన్ పోటీలో మొదటిరవుండ్లలో అమెచ్యూర్ ఆటగాండ్రు ఆశ్చర్యకరమైన ఫలితాలు సాధించినప్పటికీ చివరకు ప్రొఫెషనల్స్ తమ పరువును నిలబెట్టుకోగలిగారు.

నిన్న స్త్రీల సింగిల్స్ పోటీలో అనుకోని విధంగా ఫలితాలు వచ్చాయి.

రెండుసార్లు వింబుల్డన్ ఛాంపియన్ అయిన మార్గరెట్ కోర్ట్ (ఆస్ట్రేలియా), ఆస్ట్రేలియాకు చెందిన జాడీ టెగార్ట్ చేతిలో 4—6, 8—6, 6—1 స్కోరుతో వోడిపోయింది.

సెమీఫైనల్స్‌లో జాడీ టెగార్ట్‌కు, యిటీవలే ఫ్రెంచి ఓపెన్ సంపాదించుకున్న నాన్సీ రిచేకు పోటీ వుంటుంది.

మరో సెమీఫైనల్స్‌లో కాలిఫోర్నియాకి చెందిన బిల్లీ జీన్‌కింగ్ (గత రెండేండ్ల ఛాంపియన్) బ్రిటన్‌కు చెందిన అన్నాజోన్స్‌లకు మధ్య పోటీ వుంటుంది.

పురుషుల డబుల్స్ క్వార్టర్ ఫైనల్స్‌లో కెన్‌రోజావెల్, ఫ్రెడ్ స్టోల్ (ఆస్ట్రేలియా)లు కెన్ ఫ్లెచర్ (ఆస్ట్రేలియా), మాన్యుయల్ సంతానా (స్పెయిన్)లను 6—1, 6—1, 6—4 స్కోరుతో వోడించారు.

మూడవ రవుండ్‌లో న్యూకోంబే, రోచ్ (ఆస్ట్రేలియా)లు కలిసి అమెరికాకు చెందిన గ్రేబ్నర్, ఆస్టిన్‌లను 6—2, 1—6, 8—6, 6—1 స్కోరుతో వోడించారు.

స్త్రీల డబుల్స్ క్వార్టర్ ఫైనల్స్‌లో బ్రిటన్‌కు చెందిన లాయిడ్, మెక్నీల్స్‌లు కలిసి జర్మనీకి చెందిన వీసెన్, ఆర్జస్కీల్స్ నెట్టింను 6—1, 6—3 స్కోరుతోను, ఫ్రాంకోయిస్‌డ్యూర్ (ఫ్రాన్సు)అన్నాజోన్స్ (బ్రిటన్)లు కలిసి మేరీ ఆన్ ఎయిసీ, కాథి హార్టర్ (అమెరికా)లను 6—1, 6—1 స్కోరుతోను వోడించారు.

కానర్స్, కింగ్ (అమెరికా) లు కలిసి కోర్ట్, నెట్ (ఆస్ట్రేలియా, బ్రిటన్)లను 6—4, 3—6, 6—3 స్కోరుతో వోడించారు.

స్త్రీల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్స్‌లో అన్నా జోన్స్ (బ్రిటన్),ఫ్రాంకోయిస్ డ్యూర్ (ఫ్రాన్సు)ను 6—3, 6—2 స్కోరుతోను, బిల్లీజీన్‌కింగ్ (అమెరికా) లెస్లీ బఫరీ (ఆస్ట్రేలియా) ను 6—3, 6—4 స్కోరుతో వోడించారు.

జాడీ టెగార్ట్ (ఆస్ట్రేలియా) మార్గరెట్‌కోర్ (ఆస్ట్రేలియా)ను 4—6, 8—6, 6—1 స్కోరుతోను, నాన్సీ రిచ్ (అమెరికా) మేరియా బ్యూనో (బ్రెజిల్)ను 6—4, 6—2 స్కోరుతోను వోడించారు.

జేశ్ ముఖ్ సంఘం సిఫార్సుల అమలులో జాప్యం

కాలికట్, జులై 4 : ఆటలను విశ్వవిద్యాలయస్థాయిలో ఐచ్ఛిక విషయంగా చేయాలంటూ, జేశ్‌ముక్ సంఘం చేసిన సిఫారసుపై చెక్కు విశ్వవిద్యాలయాలు యింతవరకు ఏలాంటి చర్యనూ తీసుకోలేదని అఖిల భారత క్రీడా మండలి అధ్యక్షుడు జనరల్ కరియప్ప నిన్న ఇక్కడ చెప్పారు.

తాను సభ్యుడుగా వున్న జేశ్‌ముక్ సంఘం నివేదికను సంవత్సరం క్రితమే అన్ని విశ్వవిద్యాలయాలకు పంపించడం జరిగిందని ఆయన అన్నారు. ఆటలను విశ్వవిద్యాలయస్థాయిలో నిర్బంధ అంశంగా చేయాలని క్రీడామండలి ఉద్దేశమని కొందరు అపోహపడుతున్నట్లుగా కన్పిస్తోందన్నారు.

జాతీయ క్రీడాసంస్థను పాటియాలానుంచి ఢిల్లీకి మారుస్తున్నారంటూ వచ్చిన వార్తలను ఆయన ఖండించారు.

సి. శ్రీకృష్ణకు డాక్టరేట్ డిగ్రీ

వార్ధా, జులై 3: రసాయన శాస్త్రంలో శ్రీ సి. శ్రీకృష్ణకు డాక్టరేట్ డిగ్రీ యివ్వడానికి ఆంధ్రవిశ్వవిద్యాలయ సిండికేట్ వారు నిర్ణయించారు.

విశాఖనుంచి నావికుల శిక్షణ సంస్థ తరలింపు

చిలుక సరస్సు ప్రాంతంలో ఏర్పాటు

(స్వకీయ విలేకరి) విశాఖపట్నం, జులై 4 :

నావికా శిక్షణా సంస్థను ఇక్కడ నుంచి ఒరిస్సాలోని చిలుక సరస్సుకు మారుస్తున్నారు.

సిబ్బంది, సంస్థ అవసరాలకు కావలసిన శాశ్వత భవనాల నిర్మాణానికి తగిన వసతి లభ్యం కాకపోవడంతో నావికుల శిక్షణా శిబిరాన్ని యిక్కడనుంచి బదిలీ చేయాలని రక్షణ శాఖవారు నిర్ణయించారు. అనేక స్థలాలను పరిశీలించి సర్వే చేయించారు.

నౌకాశ్రయ సాంకేతిక సిబ్బందివారు వీటిలో ఏ ఒక్కటికూడా సముచితమైనదిగా భావించలేదు.

చిలుకసరస్సు ప్రాంతంలో నావికులకు శిక్షణయిచ్చే సంస్థను ఏర్పాటుచేసే ప్రాంతాన్ని నిర్దేశించారు. స్థలం వగైరాలను ఒరిస్సా ప్రభుత్వం మంజూరు చేయవలసి ఉంది. దశంవారీగా యిక్కడి సంస్థను తరలిస్తారు.

శేష్‌మహల్ — విజయవాడ
శ్రీ సరస్వతి — విశాఖపట్నం
లిబర్టీ — గుంటూరు
ఉదయం ఆటతో ప్రారంభం!



ఆంధ్రా-పిడెక్: విజయా కంబైన్స్ తెలంగాణ విజయా డిస్ట్రిబ్యూటర్స్ సమర్పణ: విజయానంద్



Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Radhakrishna at the Andhra Patrika Press, Gandhinagar Vijayawada-3 Editor S. Sambhu Prasad. Phone: Vijayawada 5667. 5226.